Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
26-3-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 126

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు గ్రీన్‌సిగ్నల్

### మంత్రి పదవిపై పలువురి ఆశావహుల ఆశలు

### పదవి ఎవరిని వరిస్తుందోనని చర్చలు

హైదరాబాద్,మార్చి25 : ఎప్పుడెప్పుడా అని ఆశావహులు ఎదురుచూస్తోన్న తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం దగ్గరపడింది. ఉగాది కానుకగా తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాలుగు మంత్రి పదవులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ పదవుల భర్తీకి ఆమోద ముద్ర పడింది. అయితే కేబినెట్‌లో రెండు బెర్త్‌లను పెండింగ్‌లో పెట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్, కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం, కాంగ్రెస్ కీలక నేతలతో ఢిల్లీలో సోమవారం సుదీర్ఘ సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. అధిష్టానంతో భేటీ అయ్యారు. తెలంగాణలో ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు. పార్టీ బలోపేతంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. అన్ని విషయాలతో పాటు కేబినెట్ విస్తరణపై కూడా చర్చ జరిగిందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. మార్పు నినాదంతో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి ఏడాదిన్నరయింది. అదిగో ఇదిగో అంటూ కేబినెట్ విస్తరణ ఆశవహులను ఊరిస్తూనే ఉంది. ప్రస్తుతం సీఎం సహా 12 మంత్రులు వున్నారు. లెక్క ప్రకారం కేబినెట్‌లో మరో ఆరుగురికి చోటు వుంటుంది. రెండు పెండింగ్‌లో పెట్టాలనే నిర్ణయం జరిగినట్లు చర్చజరుగుతోంది.ఆ లెక్కన మంత్రి పదవి దక్కనున్న ఆ నలుగురు ఎవరన్నది ఆసక్తికరంగా మారిందిప్పుడు. సామాజిక సమీకరణాల ప్రకారం ఎస్టీ లంబాడకోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ తన ఆవాజ్ విన్పించడం సహా సీనియర్ నేత జానారెడ్డి అండదండలతో గట్టిగా ప్రయత్నాలు చేశారనేది టాక్.. అల్రెడీ నల్లగొండ జిల్లా నుంచి కేబినెట్‌లో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఫిర్‌బీ తనకు చాన్స్ పక్కా అనే ధీమాతో ఉన్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మరోవైపు వివేక్ వెంకటస్వామి, పెద్దల సభ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతికి అవకాశం వుండొచ్చనే ప్రచారం తెరపైకి రానే వచ్చింది. ప్రొఫెసర్ కోదండరామ్ పేరు కూడా పరిశీలనలో ఉందనే ప్రచారం జరిగింది. ఇక మంత్రి పదవి లేకపోవడం వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరుగుతుందంటూ తనకు కేబినెట్‌లో చోటివ్వాలని చెప్పకనే చెప్పారు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి .తనకు చాన్స్ ఇవ్వకపోతే

(మిగతా 2వ పేజీలో)

## మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ లో గప్ చుప్

### ముగ్గురు మంత్రులు అవుట్ ?

వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కి గండం!

అన్న వెంకట్ రెడ్డి స్థానంలో తమ్ముడు రాజగోపాల్ రెడ్డి!

కొండాను తప్పించి రాములమ్మకు అవకాశం

జూపల్లి కృష్ణారావును తప్పించి ప్రేంసాగర్ రావు!

బీసీ కోటాలో రేసులో ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య!

ఓసీ కోటాలో సుదర్శన్ రెడ్డి, మల్ రెడ్డి రంగా రెడ్డి

ఎస్సీ కోటాలో వివేక్ కు కన్ఫామ్!



2లో

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. ఉగాది రోజున మంత్రివర్గంలో కొత్త వారిని తీసుకునేందుకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీస చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లు పార్టీ పెద్దలతో సమావేశమయ్యారు. రాహుల్ గాంధీ, ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. సుదీర్ఘంగా సాగిన సమావేశంలో మంత్రివర్గ కూర్పుపై క్లారిటీ వచ్చిందని తెలుస్తోంది. తెలంగాణలో మొత్తం 17 మంది మంత్రులకు అవకాశం ఉంటుంది. డిసెంబర్ 7న సీఎం రేవంత్ రెడ్డితో పాటు 11 మంత్రులు ప్రమాణం చేశారు. మరో ఆరుగురికి కేబినెట్ లో అవకాశం ఉంది.

## సీస్కోతో ఒప్పందం చేసుకున్న మంత్రి లోకేశ్



2లో

అమరావతి, మార్చి25 : ఐటీ , అడ్వాన్స్ కోర్సుల్లో నైపుణ్యాభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వం సిస్కోతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు ఐటీ విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో సిస్కో-ఏపీఎస్ఎస్ డీసీ ఎంవోయు జరిగింది. ఈ ఒప్పందం ద్వారా 50 వేల మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తారు. విద్యార్థుల్లో ఐటి, అడ్వాన్స్ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రఖ్యాత ఐటి సంస్థ సిస్కో, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నడుమ ఒప్పందం జరిగింది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఉండవల్లి నివాసంలో ఇరుపక్షాల ప్రతినిధులు ఎంవోయుపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సిస్కో విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను విస్తరించడానికి నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ, వంటి రంగాలలో అత్యాధునిక కంటెంట్‌ను అందిస్తోంది. అధికారుల్లోనూ డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించనుంది. ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. ఏ కోర్సుల్లో శిక్షణ అందించాలో ఉన్నత విద్యాశాఖ నుంచి ప్రాధాన్యతల ఆధారంగా కోర్సుల జాబితాను ఖరారు చేస్తారు. అధికారుల్లోనూ డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించనుంది. ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించే విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్యను ప్రోత్సహించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. నైపుణ్యం కలిగిన మానవ వనరుల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడం, ఉపాధిని పెంపొందించడమే ఈ సహకారం లక్ష్యం. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్య సామర్థ్యాన్ని పెంపొందించేలా సిస్కో వర్చువల్ విధానంలో పోర్టల్ ద్వారా స్వీయ-అభ్యసన, బోధకుల నేతృత్వంలో ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్ ప్రాక్టికల్ ఎక్స్ పీరియన్స్ కోర్సుల్లో శిక్షణ ఇస్తుంది. విద్యార్థులకు ఆయా సంస్థల డిమాండ్ ఆధారిత కోర్సుల్లో శిక్షణా కార్యక్రమాలను డిజైన్ చేస్తారు. మారుతున్న సాంకేతికలకు అనుగుణంగా ముందస్తు అవసరాలకు సరిపడా సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్న ఏపీ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. వివిధ ప్రభుత్వ విభాగాల్లో అవసరాలకు అనుగుణంగా లెర్నర్ పార్టిసిపేషన్, కాంపిటీషన్స్, ఫ్యాకల్టీ ట్రైనింగ్, వర్క్ షాప్స్ నిర్వహణ వంటివి ఏపీఎస్ఎస్ డీసీ చేపడుతుంది. ఆయా కోర్సుల్లో విజయవంతంగా శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులు, ఉద్యోగులకు సిస్కో సర్టిఫికెట్లను జారీచేస్తుంది. ఏపీఎస్ఎస్ డీసీ ద్వారా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్ లను అందిస్తారు. అధునాతన టెక్నాలజీలో



## మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్‌రావు సవాల్

::: తప్పుడు లెక్కలపై నిలదీత



## ఎస్ఎల్‌బీసీ ఘటనలో మరో మృతదేహం లభ్యం

## పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఐటి బిల్లు

సెలెక్ట్ కమిటీ ముందుకు నివేదిక..

ప్రసాదాలపై జిఎస్టీ ఎత్తివేత

ఆర్థికమంత్రి నిర్మలాసీతారమన్ వెల్లడి



2లో

## మద్యం ఆదాయం ఎలా పెంచారో తెలుసు

వేముల ప్రశ్నలకు మంత్రి జూపల్లి సమాధానం





## న్యాయ నియామకాలపై ఏంచేద్దాం!

అఖిలపక్ష భేటీలో రాజ్యసభ చైర్మన్.. ముందు మీ ప్రతిపాదనలు చెప్పండి

ఆ తర్వాతే మేం చెప్తాం: విపక్షాలు.. మళ్లీ ఎన్‌జేఏసీపై కేంద్రం దృష్టి?

జస్టిస్ వర్మ ఇంటికి త్రిసభ్య కమిటీ

న్యూఢిల్లీ, జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి ప్రాంగణంలో నోట్ల కట్టల వ్యవహారం నేపథ్యంలో.. రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ మంగళవారం తన చాంబర్‌లో అఖిలపక్ష భేటీ జరిపారు. న్యాయ నియామకాల అంశంపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు ఆయన ఈ సమావేశాన్ని నిర్వహించారు. తొలుత మాట్లాడిన ధన్‌ఖడ్.. జాతీయ న్యాయ నియామకాల కమిషన్ (ఎన్‌జేఏసీ) బిల్లును

# మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ లో గప్ చుప్

(మొదటి పేజీ తరువాయి)



మంత్రివర్గ విస్తరణ ఏడాది కాలంగా వాయిదా పడుతూ వస్తోంది. అయితే ఈసారి మాత్రం పక్కాగా ఉందంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, భట్టి, ఉత్తమ్, మహేశ్ గౌడ్ తో జరిగిన చర్చల్లో కొత్త మంత్రులను రాహుల్ గాంధీ ఖరారు చేశారని తెలుస్తోంది. అయితే కేబినెట్ కూర్పు ఊహించని విధంగా ఉంటుందంటున్నారు. ప్రస్తుత మంతివర్గంలోని ఇద్దరు లేదా ముగ్గురి తప్పించవచ్చని సమాచారం.కొత్తగా ఆరుగురుకి అవకాశం ఇస్తారని తెలుస్తోంది. రెండు లేదా మూడు మంత్రివర్గ స్థానాలను మరికొన్ని రోజుల వరకు పెండింగ్ పెట్టనున్నారని ఢిల్లీ వర్గాల నుంచి వస్తున్న సమాచారం.ప్రస్తుత మంత్రివర్గంలోని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావులను తప్పిస్తారనే ప్రచారం జరుగుతోంది. కొండా సురేఖ తరుచూ వివాదాస్పద కామెంట్లు చేస్తున్నారు. హీరోయిన్ సమంతతో పాటు టాలీవుడ్ తారలపై కొండా చేసిన కామెంట్లు తీవ్ర దుమారం రేపాయి. రాహుల్ గాంధీకి ఆమెపై ఫిర్యాదులు వెళ్లాయి. ప్రియాంక కూడా కొండాపై సీరియస్ అయ్యారనే టాక్ వచ్చింది. దీంతో కేబినెట్ నుంచి కొండాను తప్పించడం ఖాయమని అంటున్నారు. మరో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పని తీరు, ఆయన ప్రకటనలు పార్టీకి నష్టం కల్గిస్తున్నాయనే టాక్ గాంధీభవన్ లో వస్తోంది. ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం జరిగినా.. జిల్లా మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి దుబాయ్ వెళ్లడం.. అక్కడ హెూటల్ లో పార్టీ చేసుకుంటున్న విజువల్స్ బయటికి వచ్చి వైరల్ గా మారాయి. టన్నెల్ ప్రమాదంపై కోమటిరెడ్డి చేసిన కామెంట్లు వివాదాస్పదమయ్యాయి. అంతేకాదు ఆయన తాగి మాట్లాడుతున్నారనే టాక్ కాంగ్రెస్ పార్టీ వర్గాల నుంచే వస్తోంది. కోమటిరెడ్డి తీరుపై గుస్సాగా ఉన్న హైకమాండ్ .. ఆయనను తప్పించాలని డిసైడ్ అయిందంటున్నారు. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన జూపల్లి కృష్ణారావు ఆశించినంతగా పని చేయడం లేదనే రిపోర్ట్ హైకమాండ్ కు వెళ్లిందంటున్నారు. జూపల్లి వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి కూడా సీరియస్ గా ఉన్నారంటున్నారు. కేసీఆర్ ఫ్యామిలీతో ఆయనకు ఇంకా సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు కాంగ్రెస్ వర్గాల నుంచి వస్తున్నాయి. మొత్తంగా ఈ ముగ్గురు మంత్రులపై వేటు కత్తి వేలాడుతోందని తెలుస్తోంది. కొత్తగా తీసుకునే ఆరుగురు విషయానికి వస్తే.. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి బెర్త్ ఖాయంగా తెలుస్తోంది. బీజేపీ నుంచి కాంగ్రెస్ లో తిరిగి చేరినప్పుడే ఆయనకు మంత్రిపదవి హామీ ఇచ్చింది హైకమాండ్. అంతేకాదు పార్లమెంట్ ఎన్నికల సమయంలో భువనగిరి ఎంపీని గెలిపిస్తే మంత్రిని చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని సమాచారం. కేబినెట్ నుంచి అన్న వెంకట్ రెడ్డిని తప్పించి.. తమ్ముడు రాజగోపాల్ రెడ్డికి అవకాశం ఇవ్వాలని దాదాపుగా నిర్ణయం జరిగిపోయిందని సమాచారం. ఇప్పటివరకు మంత్రివర్గంలో ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు చోటు లేదు. దీంతో నిజామాబాద్ జిల్లా నుంచి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి కేబినెట్ బెర్త్ ఖాయమైందని టాక్. తనకు అత్యంత సన్నిహితుడైన సుదర్శన్ రెడ్డి కోసం హైకమాండ్ దగ్గర గట్టిగా పోరాడుతున్నారు సీఎం రేవంత్ రెడ్డి.ఆదిలాబాద్ జిల్లా నుంచి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ రేసులో ఉన్నారు. వీరిలో ఒకరికి ఖయాం. జూపల్లిని తొలగిస్తే.. అదే సామాజికవర్గానికి చెందిన ప్రేమసాగర్ రావుకు లైన్ క్లియర్ అయినట్లే. తనకు గతంలో ఇచ్చిన హామీ మేరకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని వివేక్ పట్టుబడుతున్నారు. దీంతో ఆయనకు కూడా మంత్రిపదవి ఇచ్చే యోచనలో హైకమాండ్ ఉందంటున్నారు.

బీసీ కోటాలో మక్తల్ ఎమ్మెల్యే వాకాటి శ్రీహరి ముదిరాజ్ కు బెర్త్ ఖాయమే. ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే ఆశిస్సులు ఆయనకు పుష్కలంగా ఉన్నాయి. శ్రీహరి విషయంలో రేవంత్, భట్టి, ఉత్తమ్ ఏకాభిప్రాయంగా ఉన్నారు. పాలమూరు జిల్లాకు చెందిన జూపల్లిని తప్పిస్తే.. జిల్లా కోటాలో శ్రీహరికి ఛాన్స్ ఇవ్వాల్సిందే. మున్నురు కాపు కోటాలో వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్ రేసులో ఉన్నారు. ఆయన పేరును సీరియస్ గానే పరిశీలిస్తున్నారని తెలుస్తోంది. ఇటీవలే ఎమ్మెల్సీగా ఎన్నికైన ఫైర్ బ్రాండ్ లీడర్ విజయశాంతి కూడా కేబినెట్ రేసులో ఉన్నారు. బీసీ కోటాలో కొండా సురేఖను తీసేసి ఆమె స్థానంలో విజయశాంతికి అవకాశం ఇవ్వాలని హైకమాండ్ డిసైడ్ అయిందని తెలుస్తోంది.

దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ మంత్రిపదవి రేసులో ఉన్నా.. రాజగోపాల్ రెడ్డికి ఇస్తే ఆయనకు అవకాశం ఉండకపోవచ్చు. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి ఏం చేస్తారన్నది ఆసక్తిగా మారింది. రంగారెడ్డి జిల్లా నుంచి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రేటర్ పరిధిలో గెలిచిన ఏకైక కాంగ్రెస్ ఎమ్మెల్యేగా మల్ రెడ్డి ఉన్నారు. ఆయన తనకు అవకాశం ఇవ్వాల్సిందే అంటున్నారు. అయితే సుదర్శన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డికి అవకాశం ఇస్తే మల్ రెడ్డికి హ్యాండ్ ఇచ్చినట్లే. కేబినెట్ సాధ్యం కాని పక్షంలో ఆయనకు చీఫ్ విప్ పదవి ఇస్తారని తెలుస్తోంది. హైదరాబాద్ జిల్లా కోటాలో మాత్రం ఎమ్మెల్సీ అలీఖాన్ రేసులో ఉన్నారు.

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఐటి బిల్లు



న్యూఢిల్లీ,మార్చి25 : కొత్త ఆదాయపు పన్ను బిల్లును పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చర్చకు చేపట్టనున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రకటించారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025పై చర్చలకు నిర్మలా సీతారామన్ సమాధానంఇస్తూ, ఫిబ్రవరి 13న సభలో ప్రవేశపెట్టిన కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రస్తుతం సెలెక్ట్ కమిటీ పరిశీలిస్తోందని తెలియజేశారు. సెలెక్ట్ కమిటీ- తన నివేదికను పార్లమెంట్ తదుపరి సమావేశాల మొదటి రోజు సమర్పించవలసి ఉంది. 'మేము దానిని వర్షాకాల సమావేశాల్లో చేపడతామని మంత్రి తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సాధారణంగా జూలైలో మొదలై ఆగస్టు వరకు సాగుతుంటాయి. కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఆమోదం పొందిన తరువాత డిజిటల్ రికార్డును కూడా మదింపునకు పరిగణనలోకి తీసుకోనున్నట్లు- సీతారామన్ చెప్పారు. 1961 చట్టంలో డిజిటల్ ప్రస్తావన లేనందున అది తరచు వివాదాస్పదం అవుతోందని, జనం కోర్టును ఆశ్రయించి, పాస్‌కోడ్‌ను పంచుకోకుండా రక్షణ కోరుతున్నారని ఆమె తెలిపాను. 'అందువల్ల డిజిటల్ ఒక వివాదంగా మారుతోంది. ఇప్పుడు ఉన్న ఆ లోటును కొత్త ఆదాయపు పన్ను బిల్లులో భర్తీ చేస్తున్నాం. బిల్లు సెలెక్ట్ కమిటీ- ముందు ఉందని ఆమె చెప్పారు. తనిఖీ, స్వాధీనం కేసుల్లో ఆన్‌లైన్ ట్రేడింగ్, పెట్టుబడి ఖతాలు సహా వర్చువల్ డిజిటల్ స్పేస్, కంప్యూటర్ సిస్టమ్‌ల అందుబాటు- కోడ్‌ను అధిగమించే అధికారాలను పన్ను అధికారులకు కొత్త బిల్లు దత్తం చేస్తుంది. 1961 ఆదాయపు పన్ను చట్టం పరిమాణంలో సగం ఉన్న సరళీకృత ఆదాయపు పన్ను బిల్లు దావా అవకాశాన్ని, కొత్త అన్వయాన్ని కనిష్ఠ స్థాయికి చేర్చడం ద్వారా పన్నును కచ్చితత్వం చేస్తుందని ఆదాయపు పన్ను శాఖ ఇంతకు ముందు తెలియజేసింది. తయారీ రంగానికి ఊతం ఇచ్చేందుకు, ఎగుమతులను ప్రోత్సహించేందుకు, సామాన్యులకు ఉపశమనం కలిగించేందుకే కస్టమ్స్ సుంకాలను హేతుబద్ధీకరిస్తామని నిర్మలాసీతారామన్ వివరించారు. వస్తు, సేవల పన్ను నుంచి ప్రసాదాన్ని మినహాయిస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలకు ఎలాంటి జీఎస్టీ వర్తించబోదని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ లేదా డిజిటల్ పన్ను ను కూడా రద్దు చేయనున్నట్లు ప్రకటించారు. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో అస్థిర పరిస్థితులను తొలగించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025 కి ప్రతిపాదించిన 59 సవరణల్లో ఇదీ ఉంది. ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తామని అమెరికా బెదిరిస్తున్న నేపథ్యంలో.. గూగుల్, మెటా, ఎక్స్ వంటి సంస్థలకు అనుకూలంగా ఉండేలా ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ తొలగించాలనే ప్రతిపాదన తీసుకొచ్చినట్లు నిపుణులు భావిస్తున్నారు. అనంతరం ఈ ఆర్థిక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

## పేదరిక నిర్మూలనకు
# కృషి జరగాలి
## ఐక్యరాజ్యసమితి సూచనలు శిరోధార్యం కావాలి

న్యూఢిల్లీ,మార్చి25: మనిషి ఎదుగడానికి అభివృద్ధి మార్గాలు తెరిచి పెట్టడమే పేదరిక నిర్మూలన పథకాల లక్ష్యం కావాలని ఐక్యరాజ్య సమితి ఘోషిస్తున్నది. ఈ భావనతోనే అభివృద్ధి వ్యూహాలకు రూపకల్పన చేశారు. గతంలో ఉమ్మడి రాష్ట్ర పాలకులకు ప్రచారార్భాటమే తప్ప పేదరిక నిర్మూలన పట్ల చిత్తశుద్ధి ప్రకటించలేదు. అందుకే ప్రజలకు దానిపై ఆసక్తి కూడా క్రమంగా తగ్గుతూ వస్తోంది. బడ్జెట్ అంటే సంవత్సరానికొక్కమారు ప్రభుత్వాలు చట్టసభల్లో ప్రవేశపెట్టే తద్దినంగా ప్రజలు భావించే స్థితి వచ్చిందంటే దానికి కారణం పాలకులు వాటిని వాస్తవ పరిస్థితులకు దూరంచేసి అంకెల గారడీగా మార్చ డమే. పేదల సంక్షేమానికి పెద్దపీట వేయడం, వ్యవసాయం దాని అనుబంధ రంగాలకు జవజీవాలు సమకూర్చడం, కులవృత్తులకు ఆలంబన, గ్రామీణ సమాజాన్ని అభివృద్ధి కాముకమైనదిగా చూడటం మొదలైనవన్నీ ఆర్థిక ప్రగతికి దోహద పడతాయి. పదేళ్లపాటు నిరాఘాటంగా పాలన చేసిన కాంగ్రెస్ దేశాన్ని, రాష్ట్రాలను సర్వనాశనం చేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దిగజారింది. కులవృత్తులకు ప్రాధాన్యం లేకుండా పోయింది. చిన్ననీటి పారుదల రంగం వట్టి పోయింది. ప్రాజెక్టులు, మేఘమధనం పేరుతో ఉమ్మడి ఎపిని దోచుకుతిన్నారు. అయితే ఇలాంటి వారే ఇప్పుడు గగ్గోలు పెడుతన్నారు. గతంలో బడ్జెట్‌లో కేటాయింపులు ఘనంగా చూపించడం ఖర్చుల్లో కోతలు పెట్టడం ప్రభుత్వాల ఘన కార్యాలుగా చెప్పుకున్నారు. బడ్జెట్‌లో తాయిలాలు ప్రకటించడం, భారాలు తరువాత వేయడం కూడా మరో ఎత్తుగడ వేయడం కాంగ్రెస్ హయాంలో జరిగిందని చెప్పడానికి అనుమానాలు అక్కర్లేదు. వార్షిక బడ్జెట్‌లో ఇలాంటి విన్యాసాలన్నిటినీ గతంలో ప్రదర్శించారు. బడ్జెట్ అంకెలకూ వాస్తవ ఖర్చులకూ సంబంధం లేకుండా ప్రభుత్వ వ్యవహారాలు నడిచాయి.



# ఒకవైపు ఎండలు.. మరోవైపు వర్షాలు
## తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం

హైదరాబాద్,మార్చి25 : తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం కొనసాగుతోంది.. ఓ వైపు ఎండలు ఠారెత్తిస్తున్నాయి. మరోవైపు అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తున్నాయి.. ఓ వైపు ఎండలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలు.. రెండు మూడు రోజుల నుంచి తగ్గిన ఉష్ణోగ్రతలతో కాస్త ఉపశమనం పొందుతున్నారు. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అలాగే.. కొన్ని ప్రాంతాల్లో ద్రోణి ప్రభావంతో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.. తెలంగాణలో 2-3 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశ ముందని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ ఛత్తీస్ ఘడ్ నుండి మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక మీదుగా ఉత్తర కేరళ వరకు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ రోజు తెలంగాణలో పొడి వాతావరణం ఉంటుంది.. ఆ తరువాత క్రమేపి రెండు నుండి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఈ రోజు గరిష్టంగా అదిలాబాద్ లో 38.3 కనిష్టంగా హైదరాబాద్ లో 33.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, భద్రాచలం, ఖమ్మం, మహబూబ్ నగర్ లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యాయి. ఆదిలాబాద్..38.8, నిజామాబాద్..37.8, భద్రాచలం..37.2, ఖమ్మం..37.2, మహబూబ్ నగర్..35.6, నల్లగొండ..35.5, రామగుండం..35, మెదక్..34.6, హనుమకొండ..34.5, హైదరాబాద్..33.6 డిగ్రీల పగలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి..

# మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్‌రావు సవాల్
## తప్పుడు లెక్కలపై నిలదీత

హైదరాబాద్,మార్చి25 : కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర అన్నీ తప్పుడు లెక్కలే ఉన్నాయని, ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలపై అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ జరగలేదని మంత్రి శ్రీధర్ బాబు సత్యదూరం మాటలు మాట్లాడారు. నేను ఛాలెంజ్ వేస్తున్నా.. బీఆర్ఎస్ హయాంలో 26 వేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి.. 8 వేల ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా, మరో 18 వేల ఉద్యోగాలు గురుకులాల్లో నియామకాలు చేసినం. 26 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే ఒక్కటి కూడా భర్తీ చేయలేదని శ్రీధర్ బాబు మాట్లాడడం సరికాదు. ఇక రెండో విషయానికి వస్తే.. ఎన్ని స్కూళ్లు మూతపడ్డాయని మా సబితక్క అడిగితే.. 79 స్కూల్స్ తెరిపించామని బాగానే చెప్పారు. కానీ కాంగ్రెస్ పాలనలో మూతబడ్డ 1913 స్కూళ్ల సంగతి ఎందుకు మాట్లాడరని అడుగుతున్నానని మంత్రి శ్రీధర్‌బాబును హరీశ్‌రావు ప్రశ్నించారు.

# తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు గ్రీన్‌సిగ్నల్

రాజీనామా చేస్తానంటూ అలకాస్త్రం కూడా ప్రయోగించారు.. ఇక మైనార్టీ కోటా నుంచి కూడా కాంపిటేషన్ ఎక్కువగానే ఉంది. లైన్‌లో అలా ఎందరో ఆశవహులు ఉన్నారు. మరి వారిలో కేబినెట్ బెర్త్ చేజిక్కించుకునే ఆ నలుగురు ఎవరు? ఉగాది తెలంగాణ కేబినెట్ విస్తరణ ఖాయమనే సంకేతాలయితే వచ్చేశాయి. మరోవైపు ఏప్రిల్ 8,9న గుజరాత్‌లో జరిగే ఏఐసీసీ సమావేశాల కోసం రణదీప్ సూర్జేవాల నేతృత్వంలో 15 మందితో కమిటీ నియమించారు. అందులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు చోటు దక్కింది. మరి ఉగాది వేళ మంత్రిగిరికి సంబంధించి తీపి కబురు ఎవరికి? టఫ్ కాంపిటేషన్ నేపథ్యంలో రాజపూజ్యం-అవమానాలు..అసంతృప్తులు ఏ రేంజ్‌లో ఉంటాయోననే దానిపై కాంగ్రెస్ పార్టీలో చర్చ మొదలైంది.

## ఎస్ఎల్‌బీసీ ఘటనలో
# మరో మృతదేహం లభ్యం

మహబూబ్‌నగర్, మార్చి25 : ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో గత ఫిబ్రవరి 22న టన్నెల్ నందు ప్రమాదం జరుగగా ఎనిమిది మంది కార్మికులు, ఇంజనీర్లు, మిషన్ ఆపరేటర్లు చిక్కుకొని జలసమాధి అయ్యారు. ప్రమాదం జరిగిన నాటి నుంచి పలు రెస్క్యూ టీంలు రేయింబవళ్లు వారి ఆచూకీం కోసం పనిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే మరో కార్మికుడి మృతదేహం ఆచూకీ లభ్యమైనది. టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ సిబ్బందికి టిబిఎం మిషన్ కింద కన్వేయర్ బెల్టు డ్రమ్‌కు 40 మీటర్ల దూరంలో మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. టన్నెల్ నందు మినీ జెసిపి ద్వారా శిథిలాలు తొలగించడం, మట్టి బురదను బయటకు పంపడం సహాయక చర్యలు కొనసాగుతుండగా శిథిలాల కింద మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. అట్టి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉండడం, ఆ ప్రదేశం భరించలేని దుర్వాసన వస్తుండడంతో మిగిలిన ఆరుగురి మృతదేహాలు కూడా అదే ప్రదేశంలో ఉండే అవకాశం ఉంటుందని అనుమానిస్తున్నారు. రెస్క్యూ బృందాలు దుర్వాసన వస్తుండడంతో స్ప్రే బాటిల్స్ తీసుకొని లోపలికి వెళ్లారు. మృతదేహాన్ని బయటకు తీయడానికి టిబిఎం మిషన్ పరికరాలు గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించడం, మృతదేహం చుట్టూ భారీగా పేరుకుపోయిన శకలాలు, మట్టి బురద తొలగించడం లాంటి సహాయక చర్యలు వేగవంతం చేసి మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. మృతుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్ కుమార్‌గా గుర్తించారు. అనంతరం డెడ్‌బాడీని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శవపరీక్ష అనంతరం డెడ్‌బాడీని మనోజ్ కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.

# అర్ధరాత్రి బిర్యానీసెంటర్ పేలుడు
## ఘటనపై విచారణ చేస్తున్న పోలీసులు

నల్లగొండ, మార్చి25 : ఓ బిర్యానీ సెంటర్‌లో అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించడంతో చుట్టుపక్కలవారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ సంఘటన నల్లగొండలోని హైదరాబాద్ రోడ్డులోని పూజిత అపార్ట్మెంట్ ఎదురుగా ఉన్న హాట్ బకెట్ బిర్యానీ సెంటర్‌లో చోటుచేసుకుంది. పేలుడు ధాటికి షెటర్ గేటుతోసహా లోపల ఉన్న సామాన్లు రోడ్డుపై చెల్లా చెదురుగా పడ్డాయి. అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగలేదు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. పేలుడుకు గల కారణాలు తెలియరాలేదు. అయితే గ్యాస్ సిలిండర్ పేలిందా లేదా షార్ట్ సర్క్యూట్ అయ్యిందా అనే కోణంలో పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు. రంజాన్ మాసం సందర్భంగా అర్ధరాత్రి వరకు షాప్ తెరిచే ఉన్నదని, షాప్ బంద్‌చేసిన 15 నిమిషాలకు ఈ పేలుడు జరిగినట్లు పోలీసులు తెలిపారు. గ్యాస్ సిలిండర్ అయితే ఏమీ పేలలేదని, మరేదైనా కుట్ర కోణం దాగి ఉందా అని పోలీసులు ఆరాతీస్తున్నారు.

# మద్యం ఆదాయం ఎలా పెంచారో తెలుసు
## వేముల ప్రశ్నలకు మంత్రి జూపల్లి సమాధానం

హైదరాబాద్,మార్చి25 : బెల్టు షాపులు పెంచిన ఘనత బిఆర్ఎస్ దేనని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మంగళంవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ నాయకులపై మంత్రి జూపల్లి మండిపడ్డారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అడిగిన మద్యం అమ్మకాలపై ప్రశ్నకు జూపల్లి సమాధానం ఇస్తూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 2014లో రూ. 9,000 కోట్లు ఉన్న మద్యం ఆదాయాన్ని 2023 వరకు రూ. 34,000 కోట్లకు ఎలా పెంచిందో అందరికీ తెలుసన్నారు. చట్టవిరుద్ధంగా బెల్ట్ షాపులను పెంచి వాటి ద్వారా అక్రమంగా మద్యం అమ్మించారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం స్మగ్లింగ్ ఆపడానికి దాడులు చేస్తోందని, ఫామ్ హౌస్‌లలో మద్యం తాగడాన్ని నిషేధించిందని సమాధానమిచ్చారు. ప్రశాంత్ రెడ్డి అడిగిన మరో ప్రశ్నకు రోడ్డు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమాధానం ఇస్తూ ఆర్‌ఆర్‌ఆర్ పనుల కోసం భూసేకరణ పనులకు అనుమతి వచ్చిందని, నిధుల విడుదలకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని త్వరలోనే కలుస్తున్నామని చెప్పారు.



# ఎస్ఎల్బీసీ ఘటనలో మరో మృతదేహం లభ్యం

**మహబూబ్‌నగర్, (క్రైమ్ మిర్రర్):** ఎస్ఎల్బీసీ టన్నెల్‌లో గత ఫిబ్రవరి 22న టన్నెల్ నందు ప్రమాదం జరుగగా ఎనిమిది మంది కార్మికులు, ఇంజనీర్లు, మిషన్ ఆపరేటర్లు చిక్కుకొని జలసమాధి అయ్యారు. ప్రమాదం జరిగిన నాటి నుంచి పలు రెస్క్యూ టీంలు రేయింబవళ్లు వారి ఆచూకీం కోసం పనిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే మరో కార్మికుడి మృతదేహం ఆచూకీ లభ్యమైనది. టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ సిబ్బందికి టిబిఎం మిషన్ కింద కన్వేయర్ బెల్టు డ్రమ్‌కు 40 మీటర్ల దూరంలో మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. టన్నెల్ నందు మినీ జెసిపి ద్వారా శిథిలాలు తొలగించడం, మట్టి బురదను బయటకు పంపడం సహాయక చర్యలు కొనసాగుతుండగా శిథిలాల కింద మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. అట్టి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉండడం, ఆ ప్రదేశం భరించలేని దుర్వాసన వస్తుండడంతో మిగిలిన ఆరుగురి మృతదేహాలు కూడా అదే ప్రదేశంలో ఉండే అవకాశం ఉంటుందని అనుమానిస్తున్నారు. రెస్క్యూ బృందాలు దుర్వాసన వస్తుండడంతో స్ప్రే బాటిల్స్ తీసుకొని లోపలికి వెళ్లారు. మృతదేహాన్ని బయటకు తీయడానికి టిబిఎం మిషన్ పరికరాలు గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించడం, మృతదేహం చుట్టూ భారీగా పేరుకుపోయిన శకలాలు, మట్టి బురద తొలగించడం లాంటి సహాయక చర్యలు వేగవంతం చేసి మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. మృతుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్ కుమార్‌గా గుర్తించారు.

# ఆధార్ తరహాలో హెల్త్ డిజిటల్ కార్డులు

### ఏడాదయినా కార్యరూపం దాల్చని పథకం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆధార్ కార్డు తరహాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఏడాది కింద ప్రకటించారు. అయినా నేటికీ అది కార్యరూపం దాల్చలేదు. ప్రజల హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తామని కెసిఆర్, రేవంత ప్రకటించినా ఇద్దరూ మాటతప్పారు. గతేడాది జులై నుంచి హెల్త్ ప్రొఫైల్ కార్డులను ఇస్తామని రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం, ప్రజలు గర్వించేలా పనిచేస్తామన్నారు. ఆధార్ నెంబర్ తరహాలో ఒక్కో పౌరుడికి స్మార్ట్ కార్డు వంటి హెల్త్ ప్రొఫైల్ కార్డు ఇస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన చికిత్స అందించేందుకు వీలుగా డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డును ప్రత్యేక నంబర్‌తో అనుసంధానం చేయనున్నారు. హెల్త్ ప్రొఫైల్ కార్డుపై ఉన్న నెంబర్ గానీ.. పేరు గానీ ఎంటర్ చేయగానే.. ఆ వ్యక్తికి సంబంధించిన వైద్య సేవల వివరాలు తెలుస్తాయనా అన్నారు. దీని వల్ల వారు ఏ వైద్యుడిని సంప్రదించినా.. వారివారి ఆరోగ్య స్థితిగతులను వెంటనే తెలుసుకునే వీలు ఉంటుందని.. మెరుగైన వైద్యసేవలు పొందేందుకు కూడా ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. కానీ ఏడాది గడిచింది. దీనిపై అడుగు ముందుకు పడలేదు. కనీసం చర్చ లేదు. ఎక్కడా కార్యాచరణ కానరావడం లేదు.

# పాఠకులకు అవసరమైన వసతుల కల్పనకు కృషి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### జిల్లా గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిది ): పాఠకులకు జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో అవసరమైన వసతుల కల్పనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. గ్రంథాలయంలో ఉన్న ఆర్వో వాటర్ ప్లాంట్ టాయిలెట్స్ నూతనంగా నిర్మించిన ప్రహరీగోడ ను పరిశీలించారు. ఆవరణ మొత్తం చదును చేయాలని అన్నారు. మొక్కలను పెంచాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఉన్న పాఠకులతో పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముచ్చటించారు. ఏ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు ఎటువంటి పుస్తకాలు కావాలో వివరాలు అందిస్తే పది రోజుల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.పోటీ పరీక్షలకు సంబంధించి ప్రతి సంవత్సరం అప్ డేట్ అయిన పుస్తకాలను ఉంచాలని ఎప్పటికప్పుడు పాతవి మార్చాలని పాఠకులు యువకులతో చర్చించి పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు ప్రతి విభాగం వారీగా అవసరమైన పుస్తకాల జాబితాను తయారు చేసి వెంటనే అందించాలని కలెక్టర్ గ్రంథాలయ నిర్వాహకులకు సూచించారు.గ్రంథాలయంలో ఈ- లైబ్రరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అవసరమైన కంప్యూటర్లు హెడ్ సెట్ లను అందిస్తామని ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేసి పాఠకులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. లైబ్రరీలో పాఠకులందరికీ 15 రోజులలో ఐడి కార్డులు అందించాలని కలెక్టర్ సూచించారు.జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించుకున్న తర్వాత ఇతరులకు సహాయం చేయాలనే దృక్పథం ఉండాలని కలెక్టర్ తెలిపారు. మరో నలుగురికి సహాయం చేసినప్పుడు వచ్చే సంతృప్తి అధికంగా ఉంటుందని అన్నారు. సమాజంలో మనం కోరుకునే మార్పు సాధనకు మనం కృషి చేయాలని అన్నారు.జిల్లా కలెక్టర్ లైబ్రరీ పరిశీలన సందర్భంగా లైబ్రరీ కార్యదర్శి వి. అర్జున్ లైబ్రరీయన్ లు కె రవిబాబు బి. బాబు రావు క్లర్క్ విజయ్ భాస్కర్ పాఠకులు సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



# పోలీసుశాఖతో పెట్టుకోవద్దు

### కేటీఆర్‌ను హెచ్చరించిన రాజాసింగ్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఏ పార్టీ అధికారంలో ఉంటే వారు చెప్పిన విధంగానే పోలీసులు వింటారని, పోలీసు శాఖతో పెట్టుకోవద్దని మాజీ మంత్రి కేటీఆర్‌ను ఎమ్మెల్యే రాజాసింగ్ హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి కేటీఆర్ ఆదేశంతో ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేశారని గుర్తుచేశారు. ఏకంగా రేవంత్ రెడ్డి బెడ్‌రూమ్‌లోకి చొచ్చుకెళ్లి మరీ పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి జైలుకు పంపారని అన్నారు. అయితే ఇప్పుడు రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత కూడా.. ఆ సమయంలో తనను అరెస్ట్ చేసిన వారిని ఏమీ చేయలేదని తెలిపారు. కానీ 'మేము అధికారంలోకి వచ్చాక రిటైరైన పోలీసుల మీద కూడా చర్యలు తీసుకుంటాం' అని ఇప్పుడు కేటీఆర్ అంటున్నారని ఎవరు అధికారంలో ఉంటే వాళ్లు చెప్పిన విధంగా పోలీసులు లీగల్‌గానే పనిచేస్తారని... ఆ విషయం మర్చిపోయారా కేటీఆర్ అని ప్రశ్నించారు. బీజేపీ కార్యకర్తలపై ఎన్నో కేసులు పెట్టి పోలీసులు జైలుకు పంపిస్తున్నారని... బీజేపీ కార్యకర్తలపై లాఠీచార్జ్‌కు చూశారన్నారు. తనపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు కూడా పంపించారని రాజా సింగ్ గుర్తుచేశారు. అయితే ఇందులో షాకింగ్ విషయం ఏంటంటే.. తనపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపించే సమయంలో సొంత పార్టీ నేతలు, కొంతమంది బీజేపీ అధికారులు.. పోలీసులకు మద్దతుగా నిలిచారన్నారు. ఈ విషయాన్ని ఓ పోలీస్ అధికారే స్వయంగా తనతో చెప్పారన్నారు. అయితే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చాక.. తనను అరెస్ట్ చేసిన పోలీసు అధికారులను, బీజేపీ అధికారులను ఏం చేయాలని ప్రశ్నించారు.

# పోలీసు విచారణకు రీతుచౌదరి గైర్హాజరు

### కోర్టును ఆశ్రయించిన విష్ణుప్రియ



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బెట్టింగ్ యాప్స్‌పై విచారణ కొనసాగుతుంది.ఈక్రమంలో బెట్టింగ్ యాప్స్ వ్యవహారానికి సంబంధించి తమ ఎదుట విచారణకు రావాలంటూ రీతూ చౌదరి, విష్ణుప్రియకు ఇప్పటికే పోలీసులు నోటీసులు ఇచ్చారు. గత గురువారం ఇద్దర్నీ కూడా పోలీసులు విచారించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. అలాగే మరోసారి విచారణకు రావాలని ఇద్దరికి సమాచారం ఇచ్చారు. మంగళవారం ఉదయం 11 గంటలకు పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు హాజరుకావాలంటూ చెప్పగా... ఇప్పటి వరకు విష్ణుప్రియ, రీతూ చౌదరి విచారణకు రాలేదు. ఓవైపు విచారణకు రావాలని పోలీసులు నోటీసులు ఇచ్చినప్పటికీ యాంకర్ విష్ణుప్రియ మాత్రం హైకోర్టులో పిటిషన్ వేశారు. తనపై మియాపూర్ పోలీస్‌స్టేషన్‌తో పాటు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో బెట్టింగ్ వ్యవహారానికి సంబంధించి రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయని, ఈ రెండింటినీ క్వాష్ చేయాలంటూ హైకోర్టులో యాంకర్ పిటిషన్ వేశారు. మంగళవారం మధ్యాహ్నం తర్వాత విష్ణుప్రియ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో కోర్టు ఆదేశాల మేరకు విష్ణుప్రియ విషయంలో ముందుకు వెళ్లాలని పోలీసులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే యూట్యూబర్ రీతూ చౌదరిని కూడా విచారణకు రావాల్సిందిగా పంజాగుట్ట పోలీసులు స్పష్టం చేయగా.. ఇప్పటి వరకు కూడా ఆమె విచారణకు రాలేదు. గతంలో విచారణకు రావాలని నోటీసులు ఇచ్చినప్పుడు కూడా రీతూ చౌదరి మూడు గంటలకు హాజరయ్యారు. మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని చెప్పినప్పటికీ రీతా చౌదరి గైర్హాజరయ్యారు. ఈ క్రమంలో ఆమెకు మరోసారి నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# అసెంబ్లీకి ముట్టడికి యత్నించిన న్యాయవాదులు

### అడ్డుకున్న పోలీసులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ అసెంబ్లీ దగ్గర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. నిన్న న్యాయవాది హత్య ఘటనపై నిరసనగా అసెంబ్లీ ముట్టడికి న్యాయవాదులు యత్నించారు. అడ్వేకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ వైపు దూసుకువెళుతున్న న్యాయవాదులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, న్యాయవాదుల మధ్య తోపులాట జరిగింది. గన్‌పార్క్ వద్ద న్యాయవాదులను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసలు తెలిపారు. ఈ క్రమంలోనే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరు గుతున్న నేపథ్యంలో అసెంబ్లీ ముట్టడికి న్యాయవాదులు యత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకుని అదుపులోకి తీసుకుని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. గన్‌పార్క్ వద్ద నిరసన తెలియజేయడానికి వచ్చిన సమయంలో న్యాయవాదులు.. పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. ఎర్రబాపు ఇజ్రాయెల్ అనే న్యాయవాదిని ప్రత్యర్థి కక్షిదారు హత్య చేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు హైకోర్టు బార్ అసోసియేషన్ పేర్కొంది. ఇందుకు నిరసనగా మంగళవారం హైకోర్టులో విధులు బహిష్కరిస్తున్నట్లు పేర్కొంది. అయితే హైకోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియ యథావిధిగా కొనసాగుతుందని పేర్కొంది.

# మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్‌రావు సవాల్

### తప్పుడు లెక్కలపై నిలదీత

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర అన్నీ తప్పుడు లెక్కలే ఉన్నాయని, ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలపై అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ జరగలేదని మంత్రి శ్రీధర్ బాబు సత్యదూరం మాటలు మాట్లాడారు. నేను ఛాలెంజ్ వేస్తున్నా.. బీఆర్ఎస్ హయాంలో 26 వేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి.. 8 వేల ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా, మరో 18 వేల ఉద్యోగాలు గురుకులాల్లో నియామకాలు చేసినం. 26 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే ఒక్కటి కూడా భర్తీ చేయలేదని శ్రీధర్ బాబు మాట్లాడడం సరికాదు. ఇక రెండో విషయానికి వస్తే.. ఎన్ని స్కూళ్లు మూతపడ్డాయని మా సబితక్క అడిగితే.. 79 స్కూల్స్ తెరిపించామని బాగానే చెప్పారు. కానీ కాంగ్రెస్ పాలనలో మూతబడ్డ 1913 స్కూళ్ల సంగతి ఎందుకు మాట్లాడరని అడుగుతున్నానని మంత్రి శ్రీధర్‌బాబును హరీశ్‌రావు ప్రశ్నించారు.

# ఒకవైపు ఎండలు.. మరోవైపు వర్షాలు

### తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం కొనసాగుతోంది.. ఓ వైపు ఎండలు ఠారెత్తిస్తున్నాయి. మరోవైపు అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తున్నాయి.. ఓ వైపు ఎండలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలు.. రెండు మూడు రోజుల నుంచి తగ్గిన ఉష్ణోగ్రతలతో కాస్త ఉపశమనం పొందుతున్నారు. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అలాగే.. కొన్ని ప్రాంతాల్లో ద్రోణి ప్రభావంతో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.. తెలంగాణలో 2-3 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశ ముందని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ ఛత్తీస్ ఘడ్ నుండి మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక మీదుగా ఉత్తర కేరళ వరకు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ రోజు తెలంగాణలో పొడి వాతావరణం ఉంటుంది.. ఆ తరువాత క్రమేపి రెండు నుండి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఈ రోజు గరిష్టంగా అదిలాబాద్ లో 38.3 కనిష్టంగా హైదరాబాద్ లో 33.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, భద్రాచలం, ఖమ్మం, మహబూబ్ నగర్ లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యాయి. ఆదిలాబాద్..38.8, నిజామాబాద్..37.8, భద్రాచలం..37.2, ఖమ్మం..37.2, మహబూబ్ నగర్..35.6, నల్లగొండ..35.5, రామగుండం..35, మెదక్..34.6, హనుమకొండ..34.5, హైదరాబాద్..33.6 డిగ్రీల పగలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. ఏపీలో ఠారెత్తిస్తున్న ఎండలు.. మంగళవారం ఏపీలోని 52 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. నేడు శ్రీకాకుళం జిల్లా -8, విజయనగరం జిల్లా-10, పార్వతీపురంమన్యం జిల్లా-12, అల్లూరి సీతారామరాజు జిల్లా-6, కాకినాడ-5, తూర్పుగోదావరి-6, ఏలూరు-2, ఎన్టీఆర్ జిల్లా 3 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉంది. సోమవారం అనంతపురం జిల్లా నాగసముద్రంలో 39.9°C, వైఎస్సార్ జిల్లా అట్లూరు 39.8, చిత్తూరు జిల్లా నింద్ర 39.7ీ.9°C, నంద్యాల జిల్లా దొర్నిపాడు 39.6.9°C,, ప్రకాశం జిల్లా గుంటుపల్లి 39.2 అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. అలాగే మూడు మండలాల్లో వడగాల్పులు వీచాయి. వేసవి అకాల వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమరావతి వాతావరణ కేంద్రం సూచించింది.

# అర్ధరాత్రి బిర్యానీసెంటర్ పేలుడు

### ఘటనపై విచారణ చేస్తున్న పోలీసులు

**నల్లగొండ, (క్రైమ్ మిర్రర్):** ఓ బిర్యానీ సెంటర్‌లో అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించడంతో చుట్టుపక్కలవారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ సంఘటన నల్లగొండలోని హైదరాబాద్ రోడ్డులోని పూజిత అపార్ట్మెంట్ ఎదురుగా ఉన్న హాట్ బకెట్ బిర్యానీ సెంటర్‌లో చోటుచేసుకుంది. పేలుడు ధాటికి షెటర్ గేటుతోసహా లోపల ఉన్న సామాన్లు రోడ్డుపై చెల్లా చెదురుగా పడ్డాయి. అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగలేదు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. పేలుడుకు గల కారణాలు తెలియరాలేదు. అయితే గ్యాస్ సిలిండర్ పేలిందా లేదా షార్ట్ సర్క్యూట్ అయ్యిందా అనే కోణంలో పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు. రంజాన్ మాసం సందర్భంగా అర్ధరాత్రి వరకు షాప్ తెరిచే ఉన్నదని, షాప్ బంద్‌చేసిన 15 నిమిషాలకు ఈ పేలుడు జరిగినట్లు పోలీసులు తెలిపారు. గ్యాస్ సిలిండర్ అయితే ఏమీ పేలలేదని, మరేదైనా కుట్ర కోణం దాగి ఉందా అని పోలీసులు ఆరాతీస్తున్నారు.

ఎడిటోరియల్

# ఎలక్ట్రిక్ వాహనాలకు భారీగా ప్రోత్సాహకాలు

## విద్యుత్ ఛార్జింగ్ సెంటర్ల ఏర్పాటుపై దృష్టి

ప్రస్తుతం అడ్డూ అదుపు లేకుండా పెరిగిపోతున్నపెట్రోల్, డీజిల్ ధరలతో వాహనదారులకు మరింత భారంగా మారుతోంది. ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాల్సిన ఆగత్యం ఏర్పడింది. ఎలక్ట్రిక్ వాహనాల అవశ్యకత పెరిగింది. ముఖ్యంగా వాహనాల ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పలు వాహనాల తయారీ కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. దీంతో వాహనదారులు కూడా ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. తయారీదారులను ప్రోత్సాహించాని కేంద్రం కూడా ఆలోచిస్తోంది. రిజిస్ట్రేషన్ ఛార్జీలను గణనీయంగా తగ్గిస్తున్నాయి. ఇది అమల్లోకి వస్తే రానున్న రెండు మూడేళ్లలో ఈ తరహా వాహనాలకు గిరాకీ పెరగ గనుంది. కేంద్ర ప్రభుత్వం కాలుష్యానికి కారణమవుతున్న పెట్రోల్, డీజిల్ వాహనాలను తగ్గించి కేవలం ఎలక్ట్రిక్ వాహనాలనే నడపాలని భావిస్తోంది. ఇందుకోసం ఓ భారీ ప్రణాళిక సైతం రచించింది. ఇప్పటికే చాలా మంది పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతుండటంతో ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేస్తున్నారు. ముందుగా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అందుబాటులోకి రాగా, కార్లు కూడా వచ్చేస్తున్నాయి. ఇక రానున్న రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాలు ధరలు తగ్గనున్నాయని కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. అలాగే ఛార్జింగ్ స్టేషన్లు కూడా అధిక మొత్తంలో ఏర్పాటు అయ్యేందుకు అనుమతులు కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. వచ్చే రెండేళ్లలో పెట్రోల్, డీజిల్ వాహనాలకు సమానంగా ఎలక్ట్రిక్ వాహనాల ధరలు ఉంటాయని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు పెద్దగా లేవు. ధరల విషయంలో పలు డిస్కౌంట్లు, ఆఫర్లు చేస్తోంది ప్రభుత్వం. భారత్‌లో భారీ మొత్తంలో ఎలక్ట్రిక్ వాహనాలను తీసుకువచ్చేందుకు అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. దీంతో వాహనాల ధరలు దిగి వస్తాయని మంత్రి తెలిపారు. ఇక ఎలక్ట్రిక్ వాహనాలు అందుబాటులోకి వస్తుండటంతో ఛార్జింగ్ స్టేషన్లు కూడా భారీగా ఏర్పాటు కానున్నాయి. ఫేమ్ ఇండియా స్కీమ్ ఫేస్ 2 కింద 16 జాతీయ రహదారులు, 9 ఎక్స్‌ప్రెస్‌వేలపై 1576 ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్‌లను మంజూరు చేసింది కేంద్ర మంత్రిత్వశాఖ. జాతీయ రహదారుల వెంట ఇరు వైపులా ప్రతి 25 కిలోమీటర్ల దూరంలో ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు కానుంది. అలాగే హేవీ డ్యూటీ వెహికిల్స్ కోసం జాతీయ రహదారులపై ప్రతి 100 కి.మీలకు ఇరు

ఒక ఛార్జింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తోంది. వీటిలో 266 ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లను ఏపీలోని రహదారులపై, తెలంగాణలో 138 స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్టు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ గతంలోనే ప్రకటించింది. ఇందులో భాగంగా 25 రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 68 నగరాలలో 2,877 ఛార్జింగ్ స్టేషన్‌లు మంజూరు చేసింది. ఇవి పక్కాగా అమలు చేస్తే ఇంధనల ధరలపై పెట్టుబడులు పెట్టాల్సిన ఆగత్యం ఉండదు. అలాగే ధరల భయం కూడా ఉండదు.

# కత్తులు నూరుతున్న పార్టీలు

## పరస్పర విమర్శలతో వేడెక్కిన తెలంగాణ

తెలంగాణలో టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దూకుడుగా తమ రాజకీయాలకు పదును పెడుతున్నాయి. ఎవరికి వారు పరస్పర విమర్శలతో వ్యూహ రచనలకు పూను కుంటున్నారు. ప్రత్యర్థులకు ఆలోచనలకు అందకుండా వ్యూహాలు రచించేస్తున్నారు. బిఆర్ఎస్ లక్ష్యంగా బిజెపి, కాంగ్రెస్ విమర్శలకు దిగుతున్నారు. గతంలో పదేళ్ల బిఆర్ఎస్ పాలనా పాపాలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ముఖ్యంగా సిఎం రేవంత్ రెడ్డి పాలనాతీరుపై ప్రజల్లో చర్చ చేస్తున్నారు. ఆయన పట్ల ప్రజల్లో ఆరాధనా భావం పోయిందని, అసలు రంగు బయటపడుతోందని బిఆర్ఎస్, బిజెపలు విమర్శకు పదను పెడుతున్నాయి. ఆరు గ్యారెంటీలు మాయమయ్యాయని, ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఎదురుదాడి చేస్తున్నాయి. ఏదైనా చేయగలడన్న నమ్మకం ఇప్పుడు కెసిఆర్‌పై బలపడిందని బిఆర్ఎస్ చెబుతోంది. మరోవైపు పాలనా వైఫల్యాలను కూడా ఎండగడుతున్నది. మరోవైపు రానున్న రోజుల్లో కెసిఆర్ వ్యూహం ఎలా ఉంటుందో చెప్పడం కష్టం. ప్రజల్లో ఆదరణ కోల్పోవడంతో ఆ పార్టీకి గడ్డుపరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే బిజెపి, కాంగ్రెస్ లక్ష్యంగా కెటిఆర్ విమర్శలకు దిగుతున్నారు. డీలిమిటేషన్ పై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. స్థానిక ఎన్నికల్లో గెలవడం ఈ మూడు పార్టీలకు అవసరం. అందుకే ఆచితూచి అడుగులు వేస్తున్నారు. బీజేపీ నేతలు సైతం తమ సర్వే ఫలితాల్లో పార్టీ ఏ చోట బలహీనంగా ఉంది.. ప్రజలు దృష్టిని ఆకర్షించేందుకు వేయాల్సిన ఎత్తుగడలేంటని కసరత్తు మొదలెట్టారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బిఆర్ఎస్‌కు ప్రత్యమ్నాయంగా నిలిచింది. సిఎంగా బాధ్యతలు చేపట్టాక అందరినీ కలుపుకోని వెళ్తున్న రేవంత్ రెడ్డికి అంతర్గత సమస్యలు చికాకు పెడుతున్నాయి. కాంగ్రెస్‌పై ప్రజల్లో నమ్మకం సడలుతోంది. అందుకు స్థానిక ఎన్నికల కోసం బిసి రిజర్వేషన్లు, కులగణన, వంటి అంశాలను అన్ని పార్టీలు బలంగా చటుతున్నాయి.

ఓ వైపు రోజురోజుకూ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. బియ్యం ధరలను నియంత్రించే వారు లేకుండా పోయారు. చౌకబియ్యం మాత్రం 45 ఏళ్ల తరవాత కూడా రూపాయికే లభిస్తున్నాయి. అందుకే తెల్ల రేషన్ కార్డుల కోసం జనం ఎగబడుతున్నారు. తమకు కార్డు రాలేదంటే తమకు రాలేదని దరఖాస్తులు చేస్తున్నారు.

కూడా తమ ఇష్టానుసారంగా చేసుకుంటున్నారు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో వాటిపై చర్చించడం లేదు. చట్టసభల్లో అవి చర్చకు రావడం లేదు. అన్ని పార్టీలు వ్యూహాత్మకంగా తమ ఎజెండా అంశాలపైనే చర్చిస్తున్నాయి. పార్లమెంట్ కావచ్చు, రాష్ట్రాల అసెంబ్లీలు కావచ్చు జరుగుతున్న తంతు ఇదే. ధరల నియంత్రణ ఎవరి చేతుల్లో ఉందో ప్రజలు తమ దగ్గరికి వ్చేనేతలను అడగాలి. ఎందుకు ధరలను నియంత్రించలేక

డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదల పేదప్రజలను బతకలేని స్థితికి చేర్చింది. సామాన్యుల జీవితాలను గమనంలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కరెంట్ తదితర ఛార్జీలను పెంచి నడ్డి విరుస్తున్నారు. బెంగుళూరు లాంటి నగరాల్లో మంచినీటి కటకటలను ముందే గుర్తించడం లేదు. నీటి సమస్యలు రాకుండా ఓ పదేళ్ల ప్రణాళికలు రచించడం లేదు. పెరుగుతున్న



# ధరలపై నియంత్రణ ఏదీ !

దీనికితోడు సన్నబియ్యం ఉగాది నుంచి సరఫరా చేస్తామని ప్రకటించారు. ఇంకేముందు అమ్ముకునే వారికి మరింత ఆదాయం దక్కగలదు. ఇప్పటికే రేషన్ బియ్యం మాఫియా పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తున్నా ...ఎక్కడా దాడులు జరడం లేదు. ఇకపోతే నిత్యావసర ధరల్లో క్రమంగా మళ్లీ వంటనూనెల ధరలు పెగుతున్నాయి. ఉల్లిపాయల ధరలు రిటైల్‌లో 30 నుంచి 50 వరకు పలుకుతున్నాయి. శక్కర, పప్పుల ధరలు కూడా సామాన్యలకు అందకుండా పోతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకం వల్ల ధరలు అదుపు కావడం లేదు. ధరలను అదుపుచేసే వ్యవస్థ తమ చేతుల్లో లేదన్న రీతిలో ప్రభుత్వాలు పాలన కొనసాగిస్తున్నాయి. గృహనిర్మాణ రంగం సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. దీనిని అదుపు చేసేలా స్టీల్, సిమెంట్ ఇతర గృహనిర్మాణ రంగ వస్తువుల ధరలను అదుపు చేయలేకపోతున్నారు. ప్రజలు ఎన్నికల సమయంలో ఈ అంశాలను ఎజెండా చేసుకుని నేతలను నిలదీయాల్సిన అవసరంఉంది. నేతల మాటల ప్రలోభాలకు, డబ్బులకు లొంగితే వారు మనపై స్వారీ చేస్తారని తేలిపోయింది. అందువల్ల ఉచిత పథకాలకు లొంగరాదన్న జ్ఞానాన్ని పొందడం లేదు. వారిచ్చే డబ్బులకు లొంగడంతో పాలన పోతున్నారో ప్రశ్నించాలి. అచ్చేదిన్ మాటలకే పరిమతం అయ్యింది. ధరలు తరచూ పెరగడంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలను ఆందోళన పరుస్తున్నాయి. నిజానికి ధరలు తగ్గించడమెలా..ఖర్చులు తగ్గించుకోవడమెలా అన్నది పాలకులు ఆలోచన చేయడం లేదు. తమ ఖర్చులను పైసా కూడా తగ్గించుకోకుండా విలాసాలకు అలవాటు పడ్డ పాలకులు ఉన్నంతకాలం గ్యాస్, పెట్రో ధరలు పెరుగుతూనే ఉంటాయి. ఏ మాత్రం భవిష్యత్ ఆలోచన లేని పాలకలు ప్రజలకు గుదిబండగా మారారు. ప్రజల నుంచి వసూలుల చేసిన పన్నులతో విలాసాలు చేస్తున్నారు. దర్పంగా కాలం వెళ్లదీస్తున్నారు. ముందుగా పాలకులు పెడుతున్న ఖర్చులపై చర్చ చేయాలి. మనం కడుతున్న పన్నులతో వారు విమానాలు, ఎసి కార్లలో తిరుతూ పాలన చేస్తున్నారు. విదేశాలతో పోలిస్తే మన దేశంలో పాలకుల విలాసాలు చాలా ఎక్కువ. దీనికి ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించాలి. అందుకే వ్యాపారులు ధరలు పెంచడం, పాలకలు చూసీ చూడనట్లుగా ఉండడం ..సామాన్యులపై ఇది మోయ లేని భారంగా మారింది. రోజురోజుకూ నిత్యావసర సరుకులు, వంటనూనెల ధరలు ఆకాశాన్ని అంటుతుండగా.. మరోవైపు పెట్రోల్, ధరలతో ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. దీనికితోడు జిఎస్టీ పేరుతో చేస్తున్న పన్ను వసూళ్లు కూడా నడ్డి విరుస్తున్నాయి. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, నూనె ధరలు భగ్గుమంటుండగా ప్రభుత్వాలు ప్రజా సంక్షేమంను పట్టించుకోకుండా ధరలు పెంచి పెనుభారం మోపడం తగదు. ధరల అదుపునకు చర్యలు తీసుకోవల్సిందే. ప్రభుత్వాలు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. పాలకులు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. దుబారాను అదుపు చేయాలి. అప్పుడే దేశంలో ధరలను అదుపు చేయగలం అని గుర్తించాలి. దీనిపై ముందుగా ఎన్నికల్లో చర్చించాలి. పాలకుల జల్సా ఖర్చులపై, వారికి ఇస్తున్న టిఎ,డిఎలపై చర్చించాలి. ఆ దమ్ము పాలకులకు,ప్రతిపక్షాలకు ఉందా లేదా అన్నది చర్చించాలి. దేశంలో గత పదేళ్ల కాలం నాటి ధరలను బేరీజు వేసుకుని చర్చ చేయాలి. స్టీల్, సిమెంట్ ధరలు కూడా అదుపు లేకుండా పోయాయి. సామాన్యులకు గృహం అన్నది ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడ్డ విషయంగా మారింది. మధ్య తరగతి ప్రజలు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేకుండా చేశారు. పెరుగుతున్న నిర్మాణ రంగం వ్యవయంతో పాటు రిజిస్ట్రేషన్, జిఎస్టీ ఛార్జీలు మోత మోగిస్తున్నాయి.

# ఆధార్ అడ్రస్ మారితే అన్నింట్లోనూ మార్పు

## డిజిలాకర్‌లో మార్పులపై కేంద్రం ఆలోచన

ఆధార్‌లో చిరునామాను మారిస్తే అన్ని పత్రాల్లోనూ ఆటోమేటిక్‌గా మారిపోయే వెసులుబాటును కేంద్రం అందుబాటులోకి తీసుకువచ్చే ఆలోచనలో ఉంది. ఇందుకు అనుగుణంగా డిజిలాకర్‌లో మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. ఇది అందుబాటులోకి వస్తే ఒక్క ఆధార్‌లో మార్చుకుంటే సరిపోతుందని చెబుతున్నారు. మారిన చిరునామాను ఆధార్‌లో అప్‌డేట్ చేస్తే సరిపోతుంది. దీంతో పాన్‌కార్డు, ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్, బీమా పత్రాలు, ధ్రువీకరణ పత్రాలు వంటి అన్ని పత్రాల్లోనూ చిరునామా దానంతట అదే మారేలా డిజిలాకర్‌ను సులభతరం చేసేందుకు యుఐడిఎఐ యత్నిస్తోంది. ఆయా ప్రభుత్వ విభాగాల సహకారంతో దీన్ని సాకారం చేయనుంది. ఆధార్ కార్డులో చిరునామా మారితే డిజిలాకర్‌లో స్టోర్ అయిన డ్రైవింగ్ లైసెన్స్‌లోనూ చిరునామా మారేలా ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖతో చర్చలు ఆరంభించింది. ఆదాయ పన్ను శాఖ సహకారంతో పాన్ కార్డులోనూ ఇలాంటి మార్పులకు వీలు కల్పించటంపై దృష్టి సారించింది. ప్రస్తుతం ఆధార్‌కార్డులో చిరునామా మారితే మిగతా పత్రాల్లో వివరాలను విడివిడిగా అప్‌డేట్ చేసుకోవాల్సి వస్తోంది. ఉదాహరణకు- డ్రైవింగ్ లైసెన్స్‌లో చిరునామాను మార్చుకోవాలంటే కేంద్రీకృత పోర్టల్‌లో విడిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తును నింపి, రవాణా శాఖ కార్యాలయ అధికారులకు సమర్పించాల్సి వుంటుంది. అయితే ఈ కొత్త విధానం అందుబాటులోకి వస్తే ఇటువంటి ఇబ్బందులు వుండవని యుఐడిఎఐ వెల్లడిస్తోంది. దీంతో అన్ని పత్రాల్లోనూ మార్చేందుకు వేర్వేరు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది.

# ఉత్తర తెలంగాణలో ఎండల తీవ్రత

## అడుగంటుతున్న భూగర్భ జలాలు

## వడగళ్ల వానలతో స్వల్ప ఊరట

ఎండల తీవ్రత పెరుగుతుండటంతో... ఉత్తర తెలంగాణ ప్రాంత వాసులు ఎండలకు భయపడుతున్నారు. పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ప్రజలు వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. ఇటీవల పలు ప్రాంతాల్లో వడగళ్ల వానలతో కొంత ఉపశమనం దక్కింది. వడగమరోవైపు ఎండలు మండుతుండడంతో భూగర్భ జలాలు ఆవిరవుతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో గతేడాది సమృద్ధిగా వర్షాలు కురవడం, కాళేశ్వరం జలాలతో మిడ్ మానేరు ప్రాజెక్ట్, అనంతగిరి ప్రాజెక్ట్‌లోకి నీటిని ఎత్తిపోయడం



వంటివాటితో జలకళను సంతరించుకున్నాయి. వీటితోపాటు చెరువుల్లోకి నీరు చేరింది. ఎటుచూసినా నీటి సవ్వడితో రైతులు సంబరపడ్డారు. ఈసారి ఏప్రిల్, మేలో తీవ్రం కావాల్సిన ఎండల ప్రతాపం మార్చి ప్రారంభంలోనే మొదలు కావడంతో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. మరోవైపు కరీంనగర్ జిల్లాలోని శ్రీరాజరాజేశ్వర మిడ్ మానేరు ప్రాజెక్ట్, అన్నపూర్ణ ప్రాజెక్ట్‌లో కూడా నీటి మట్టం తగ్గింది. చెరువులు, కుంటల్లోనూ నీటి మట్టాలు తగ్గడంతో పాటు జిల్లాలో కొన్ని చోట్ల బోరు బావుల్లో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. దీంతో కొన్ని చోట్ల రైతులు పంటలు రక్షించుకోవడానికి ట్యాంకర్ల ద్వారా నీటిని పోస్తున్నారు.. ఎండల తీవ్రత పెరగకముందే భూగర్భ జలాలు తగ్గుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పలుచోట్ల రైతులు ట్యాంకర్ల ద్వారా నీటిని పోస్తూ పొలాలను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. మొక్కజొన్న, వరి ఇతర పంటలకు నీరు అందక, ఎండ తీవ్రతకు పంటలు వాడిపోతున్నాయి. ఎండలు ముదిరితే పంటల పరిస్థితి ఎలా ఉంటుందోననే రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలకు నీటి అవసరం పెరుగుతున్న క్రమంలో భూగర్భ జలాలు తగ్గడం ఆందోళన కలిగిస్తోంది.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 26-3-2025


# " పది పేపర్ " లీకేజీ నిందితుల అరెస్ట్



**క్రైమ్ మిర్రర్, నల్గొండ బ్యూరో :** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పదవ తరగతి పేపర్ లీకేజీ నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణ కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో పేపర్ లీకేజీ కి కారణమైన వ్యక్తుల ను అరెస్టు చేశామని, ఎవరి ఒత్తిడి లేకుండా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విచారణ జరుగుతుందని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి తెలిపారు. కేసుకు సంబంధించి నిందితుల వివరాలను ప్రకటన రూపంలో వెల్లడించారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం గత 21వ తేదీన పదవ తరగతి మొదటి (తెలుగు) పరీక్ష 09.30 గంటల నుండి 12.30 గంటల వరకు నిర్వహించబడింది. ఈ పరీక్ష మొదలైన అరగంట తర్వాత వాట్స్ అప్ లో తెలుగు ప్రశ్నాపత్రము చక్కర్లు కొడుతున్న విషయం జిల్లా విద్యాశాఖ అధికారికి చేరింది. ఆ వెంటనే డీఈఓ ఎంఈఓ కు ఫోన్ చేసి వెంటనే విచారణ చేపట్టాలని ఆదేశించారు. కాగా ఎంఈఓ నకిరేకల్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో రూమ్ నంబర్ 8 వద్ద ఉదయం 9.50 గంటలకు ఎవరో గుర్తు తెలియని వ్యక్తి కిటికీ వద్దకు వచ్చి పరీక్ష రాస్తున్న అమ్మాయి వద్ద ఆమె ప్రశ్నా పత్రము సెల్ ఫోనులో ఫోటో తీసుకుని వెళ్ళినాడని నిర్ధారించుకొని ఎంఈఓ తన పై అధికారులతో పాటు నకిరేకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎంఈఓ ఫిర్యాదు మేరకు సిఆర్ నెంబర్ 77/2025 యూ / ఎస్ 318(2), 318(3), 353(2), 223 బి ఎన్ ఎస్ అండ్ సెక్షన్ 8 ఆఫ్ తెలంగాణ స్టేట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ యాక్ట్ 1997 ప్రకారము కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ కేసులో పోలీసులు మొత్తం 13 మందిని అదుపులోకి తీసుకొని విచారించా రు. ఇందులో నేరస్తులు ఏ 1 నుండి ఏ 4 వరకు, ఏ 6 నుండి ఏ 11 మరియు సిసిఎల్ 1 అందరూ స్నేహితులు.పదవ తరగతిపరీక్షలకు హాజరయ్యే వారి బంధువులకు అక్రమ మార్గాల ద్వారా ఎక్కువ మార్కులు రప్పించాలనే ఉద్దేశ్యంతో వారందరూ కలిసి పరీక్ష మొదలైన తర్వాత ఎక్కడైనా ప్రశ్నా పత్రము దొరుకుతుందేమోనని వెతికారు. ప్రశ్నాపత్రం దొరికిన వెంటనే జవాబులు వ్రాసి వారికి తెలిసిన వారికి ప్రశ్నలకు సమాధానాలు అంధించి ఎక్కువ మార్కులు పొందాలనే ఉద్దేశ్యంతో ఏ1, ఏ 3, సిసిఎల్ 1 లు ముగ్గురు కలిసి నకిరేకల్ లోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల వద్దకు ఉదయము 9.40 గంటలకు స్కూటీ మీద వచ్చారు. అక్కడ గేట్ వద్ధ అప్పటికే పోలీసు వారు వున్నందున లోపలికి వెళ్లడానికి వీలు కాక పోవడంతో వెంటనే వీరు ముగ్గురు స్కూల్ వెనుక వైపునకు వెళ్లారు. అక్కడ ఏ11 కూడా వుండటంతో సిసిఎల్ 2 పాఠశాల వెనుక గోడ కిటికీ వైపు ఉన్న 1 వ అంత స్తులో రూము నెంబరు 8 లో పరీక్ష రాస్తుండగా అది గమనించిన ఏ11 అందులో పరిచయం ఉన్న విద్యార్థిని ఉండటంతో ప్రశ్నా పత్రాన్ని చూపించమని సిసీఎల్ 2 సైగ చేయగా ఆమె అందుకు ఒప్పుకోగా వెంటనే సిసిఎల్ 1, ఏ1 ఇద్దరు కలిసి ఏ11 సహాయంతో అక్కడ ఉన్న ప్రహరీ గోడ ఎక్కి సిసిఎల్ 2 వున్న కిటికీ వద్ధకు వెళ్ళగా ఆమె ప్రశ్నా పత్రాన్ని చూపించింది. సి సిఎల్ 1 తన ఫోనులో తెలుగు ప్రశ్నా పత్రాన్ని ఫోటో తీసుకుని వెంటనే ఇద్దరు కిందికి దిగారు. ఆ ఫోటోలను సిసిఎల్ -1 నుండి మిగతా నేరస్తులకు ఒకరి నుండి ఒకరికి పంపుకోగా ఆ పేపర్ లో వున్న ప్రశ్నలకు ఏ4 ద్వారా సమాధానాలు తయారు చేసి వాటిని ఏ5 మూసి ఉన్న జీరాక్సు షాప్ లో జీరాక్సు తీసుకున్నారు. నే రస్తులు వారికి తెలిసిన వారికి ఇవ్వడానికి పరీక్షా కేంద్రానికి వెళ్ళగా అక్కడ వున్న పోలీసులను చూసి దొరికి పోతామేమోనని వెళ్ళిపోయినారు. ఎంఈఓ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మొత్తం 13 మందిని అదుపులోకి తీసుకొని విచారించి గత 23 వ తేదీన నిందితులైన ఏ 1 నుండి ఏ 5, సిసిఎల్ 1 (బాల నేరస్థుడు ) లను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపారు. మిగిలిన నిందితులపై విచార ణ కొనసాగుతుంది. కాగా మొత్తం 13 మంది నిందితుల్లో ఆరుగురిని రిమాండ్ కు తరలించగా మరో ఆరుగురి పై విచారణ కొనసాగుతుంది. ఒకరు పరారీలో ఉన్నారు. మొత్తం 13 మందిలో ఇద్దరు బాల నేరస్తులు ఉన్నారని కేసు విచారణ నిష్పక్షపాతంగా పారదర్శకంగా కొన సాగుతుందని డీఎస్పీ తెలిపారు.

నేరస్తుల వివరాలు ఇలా ఉన్నాయి...

ఏ1 చిట్ల ఆకాష్ , ఏ2 చిట్ల శివ తండ్రి సైదులు, ఏ 3 బండి శ్రీను, ఏ 4 గుడుగుంట్ల శంకర్, ఏ 5 బ్రహ్మదేవర రవిశంకర్, ఏ 6 పోగుల శ్రీరాములు, ఏ 7 తలారి అఖిల్ కుమార్, ఏ 8 ముత్యాల వంశీ, ఏ 9 పలాస అనిల్ కుమార్, ఏ 10 పళ్ల మనోహర్ ప్రసాద్ , ఏ 11 రాహుల్ నకిరేకల్ పట్టణం ( పరారీలో ఉన్న వ్యక్తి ), సిసిఎల్ 1 బాల నేరస్థుడు ను జువెనైల్ బోర్డు ముందర హాజరు పర్చగా, సిసిఎల్ 2 ( బాల నేరస్థుడు ) ఉన్నాడు.

# పండుగలు సోదరభావాన్ని నింపుతాయి: రాజ్ కుమార్ రెడ్డి

## మాజీ కౌన్సిలర్ అమీరుద్దీన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు





నారాయణపేట, క్రైమ్ మిర్రర్: పండుగలు ప్రజల్లో సోదరభావాన్ని నింపుతాయని భీష్మరాజ్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులో భాగంగా నారాయణపేట ఈద్గా కమిటీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ అమీరుద్దీన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నారాయణపేటలోని వారి నివాసంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు రాజ్ కుమార్ రెడ్డి పండ్లను తినిపించారు. అనంతరం రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. పండుగలను అన్నివర్గాల ప్రజలు కలిసిమెలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఇటీవల గౌరవ డాక్టరేట్ అందుకున్న రాజ్ కుమార్ రెడ్డిని ముస్లిం సోదరులు పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా ముస్లింలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను రాజ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యలను తెలుసుకున్న ఆయన ఆయా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ అబ్దుల్ సలీం, జాకీర్ హజారి, దస్తగీర్ చాంద్, మొయినుద్దీన్, మొహమ్మద్ తఖీ మొజిన్, గౌస్, ఆరీఫ్, మొహ్మద్ ఇస్మాయిల్ హజారి, ఈజాజ్ మడ్కీ, మొజిన్, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, హన్మంత్, శ్రీనివాస్ రెడ్డి, వై.సంతోష్, గోపాల్, శివరాజ్, నర్సింహులు, చామకూర నగేష్, ఎం.సంతోష్, నందుకుమార్, అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# వట్టినాగులపల్లిలో వీధి లైట్లకు మరమ్మత్తులు

గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తున్నామని బీఆర్ఎస్ నాయకులు బక్కని సాయి, విక్రమ్‌లు తెలిపారు. నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి గ్రామంలో గత నెల రోజుల నుంచి వీధి దీపాలు వెలగడం లేదన్నారు. సమస్యను వారం రోజుల క్రితం ఏఈ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఆయన స్పందించి మంగళవారం సిబ్బంది చేత మరమ్మత్తులు చేయించారన్నారు. గతంలో వీధి లైట్లు వెలగకపోవడంతో అంధాకారం అలముకునేదన్నారు. ప్రజలు బిక్కుబిక్కుమంటూ ఈ దారి గూండా వెళ్లే వారన్నారు. వీధి లైట్ల సమస్య అధికంగా ఉండడంతో అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తేవాలన్నారు.



# అర్హులైన పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి





చిట్యాల క్రైమ్ మిర్రర్: అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం నాడు జరిపిన ధర్నా కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పిలాయిపల్లి , ధర్మారెడ్డి పల్లి వంటి చిన్న నీటి కాలువలతోపాటు ఉదయ సముద్రం, యస్ యల్ బి సి వంటి సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తే జిల్లాలో కరువు తీవ్ర త ఇంతగా ఉండేది కాదు అని అన్నారు.వరి పంట పొలాలు ఎండిపోయిన రైతులకు ఎకరానికి ముప్పది వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అవిశెట్టి శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,జిట్ట సరోజ, మండల నాయకులు అరూరి శ్రీను,పామనుగుళ్ళ అచ్చాలు,బొబ్బిలి సుధాకర్ రెడ్డి, కల్లూరి కుమారస్వామి,నకిరేకంటి రాములు, గుడిసె లక్ష్మి నారాయణ,లడే రాములు,మాదరగోని వెంకన్న,నెలికంటి నర్సింహా,ఐతరాజు యాదయ్య, కోనేటి రాములు, మాజీ సర్పంచ్ లు ఉయ్యాల సత్తయ్య,వడ్డెపల్లి ఎల్లయ్య ప్రజా సంఘాల నాయకులు రుద్రారపు పార్వతమ్మ,పాలమాకుల అర్జున్,జిట్ట స్వామి,రూపని ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.అనంతరం తహశీల్దార్ కృష్ణా నాయక్ కు వినతి పత్రం అందజేశారు.






# వర్కాల సూర్యనారాయణను సన్మానించిన గ్లోబల్ బిజినెస్ నెట్‌వర్క్

**ఎల్బీనగర్, క్రైమ్ మిర్రర్:** తాను చేస్తున్న సేవలను నిరంతరం కొనసాగిస్తానని శ్రీశైలంలోని అఖిల భారత భక్త మార్కండేయ పద్మశాలీయుల నిత్యాన్నదాన సత్రం అధ్యక్షులు, సంఘ సేవకులు వర్కాల సూర్యనారాయణ అన్నారు. గ్లోబల్ బిజినెస్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారిని ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా వర్కాల సూర్యనారాయణను గ్లోబల్ బిజినెస్ నెట్‌వర్క్ నిర్వాహకులు కదారి శ్రీధర్ తదితరులు శాలువతో సత్కరించి షీల్డును బహూకరించారు. ఈ సందర్భంగా వర్కాల సూర్యనారాయణ మాట్లాడుతూ శ్రీశైలంలో పద్మశాలి నిత్యాన్నదాన సత్రం ద్వారా, ఇతర సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా విశేష సేవలందిస్తున్నామని తెలిపారు. తమ సేవలను గుర్తించి పలు సంస్థలు తమను అవార్డులతో సత్కరించారని వివరించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

# వాయిల్లపల్లి సంత (అంగడి) వేలంపాట



**సంస్థాన్ నారాయణపూర్, మార్చి 25(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల వాయిల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి శనివారం రోజున నిర్వహించే "ఆవులు, మేకలు, కూరగాయలు,చిరు దుకాణాల" సంత (అంగడి)వేలంపాట తేదీ 27 మార్చ్ 2025 ఉదయం 10.30 గంటలకు మండల పంచాయతీ అధికారి కే నరసింహారావు, ప్రత్యేక అధికారి సిహెచ్ శ్రీనాథ్ రెడ్డి, ఏఈఈ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుంది . కావున వేలం పాటలో పాల్గొనేవారు పదివేల రూపాయలు (10,000/-) డిపాజిట్ గా గ్రామపంచాయతీ యందు చెల్లించి రసీదు తీసుకోగలరు. డిపాజిట్ చెల్లించిన వారిని మాత్రమే వేలంపాటలో అనుమతించడం జరుగుతుంది.

**సంప్రదించలిసిన ఫోన్ నెంబర్:** 9049 746 715

**పంచాయతీ కార్యదర్శి వాయిల్లపల్లి నారాయణపూర్ మండలం**

# కోర్టు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేసిన న్యాయవాదులు



దేవరకొండ టౌన్ మార్చి 25 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి: దేవరకొండ కోర్టులో న్యాయవాదులు విధులు భాహిష్కరించి న్యాయవాది ఇజ్రాయెల్ ను దారుణంగా హత్య చేసిన దుండగుని కఠినంగా శిక్షించాలి కోర్టు విధులు భాహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తూ అనంతరం పట్టణంలో ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అడ్వాకెట్ యాక్ట్ ను తీసుకవచ్చి, న్యాయవాదులకు వారి కుటుంబాలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో గాజుల ఆంజనేయులు, షోకత్ అలీ, ముస్తక్ అహ్మద్, రాములు, ఉమామహేశ్వర్, రమేష్,సురేష్,రియాజ్, శ్రీనివాస్, అశోక్, రవి, ఎర్ర కృష్ణ, కిషన్, జగదీశ్వర్, యాదయ్య, శ్రీనివాస్, గణేష్, ఆంజనేయులు, రమేష్, సాయి, వెంకటేష్,శంకర్,సురేష్,రాజకుమార్ తదితరులు న్యాయవాదులు పాల్గొన్నారు.

# అడుగంటుతున్న భూగర్భ జలాలు





## పొట్టకొచ్చిన వరి ఎండిపోవడంతో రైతులు కన్నీరు

## ట్యాంకర్ల ద్వారా పొట్టకొచ్చిన చేనుకు ప్రాణం పోస్తున్న రైతులు

## ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలి

**సంస్థాన్ నారాయణపూర్, మార్చి 25(క్రైమ్ మిర్రర్):** పచ్చని పైర్లు ఎండిపోతున్నాయి. పొలాలు నెర్రెలు బారుతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటడం, బోర్లు వట్టిపోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కండ్ల ముందే పంట వాడిపోతుండడంతో కన్నీరుమున్నీరవుతున్నారు. నారాయణపూర్ మండలంలో ఈ పరిస్థితి నెలకొన్నది. పొట్టకొచ్చిన వరి ఎండిపోతుండడంతో రైతులు కన్నీరు పెడుతున్నారు. ట్యాంకర్లతో నీళ్లు పడుతూ పంటను కాపాడుకునేందుకు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. నారాయణపూర్ మండల జనగాం గ్రామానికి చెందిన బైకాని యాదయ్య రైతులకు రెండు ఎకరాల్లో వరి సాగు చేశారు. ప్రస్తుతం అది పొట్ట దశకు వచ్చింది. ఇంకో పక్షం రోజులు నీళ్లు పెడితే పంట చేతికొస్తుంది. కానీ, భూగర్భ జలాలు అడుగంటి బోర్లు ఎత్తిపోయాయి. దీంతో రెండు ఎకరాల్లో సాగు చేసిన వరి ఎండిపోయింది. మిగిలిన ఎకరం వరి కాపాడుకునేందుకు యాదయ్య భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. పొట్ట దశలో ఉన్న పంటను ఎలాగైనా కాపాడుకోవాలన్న ఉద్దేశంతో ట్యాంకర్ ద్వారా నీళ్లు పెడుతున్నారు. ఇందుకోసం నిత్యం రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. మరో 15 రోజులు నీళ్లు పెడితే పంట చేతికొస్తుందని రైతులు చెబుతున్నారు. అయితే, ఇప్పటిదాకా పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి రాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండిపోయిన పొలాలను సర్వే చేసి ప్రభుత్వం పరిహారం చెల్లించాలని ఆయన కోరుతున్నాడు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి: వలిగొండ మండలంలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాదా లావణ్య శంకర్ గౌడ్ అల్లుడు మల్కాజ్గిరి గౌతమ్ నగర్ డివిజన్ ఇందిరా నెహ్రూ నగర్ లో బొల్లెపల్లి వెంకటేష్ గౌడ్,నాగమణి కుమారుడు చత్రపతి శివాజీ గౌడ్,రజని వివాహం సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోహన్ రాజ్, తుమట్ల వెంకటేష్ యాదవ్, ప్రవీణ్, రామ్ చందర్, నాగరాజ్ ,మణి, దాస్ ,శంకర్, డి కె శ్రీనివాస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజి సర్పంచ్ చక్రయ్య హత్య కేసులో మరో 15 మంది నిందితుల అరెస్ట్



**నూతనకల్( క్రైమ్ మిర్రర్):** మిర్యాల గ్రామంలో ఈనెల 17 వ తేదిన జరిగిన మెంచు చక్రయ్య హత్య కేసు కు సంబంధించి మంగళవారం మరో 15 మందిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను తెలిపారు. నిందితులు తప్పించుకుని తిరుగుతుండగా విశ్వసనీయ సమాచారం మేరకు ఎర్రపాహాడ్ ఎక్స్ రోడ్డు వద్ద నూతనకల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వీరంతా హత్యకు సంభందం కలిగి ఉన్నారు అని సిఐ శ్రీను నూతనకల్ ఎస్ఐ మహేంద్ర నాథ్ తెలిపినారు.

## టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలి: జిల్లా కలెక్టర్

**కోదాడ మార్చి 25 (క్రైమ్ మిర్రర్):** కోదాడ: టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ డియం అండ్ హెచ్ ఓ కోట చలం అన్నారు ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టీబీ నిర్మూలనపై అవగాహన టిబీ వ్యాధి తగ్గించుటలో కృషిచేసిన వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు మెమొంట్ లు అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు టీబీ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రత్యేక కార్యక్రమాలుతో ప్రజలను చైతన్య పరుస్తూ టీబీ ని తగ్గించేందుకు పటిష్ట ప్రణాళికలు తీసుకుంటుందని తెలిపారు టీబీ సోకిన రోగులు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి పరీక్షలు చేయించుకొని ప్రభుత్వం అందించే మందులను వాడి టీబీ ని తగ్గించుకోవాలని తెలిపారు అనంతరం టీబీ నివారణకు కృషిచేసిన వైద్యులకు ప్రశంసా పత్రాలు మెమొంటాలను అందజేశారు ఈ కార్యక్రమములో డిప్యూటీ డిఎంహెచ్వో జయ మనోహరి, చాతి వైద్య నిపుణులు పాపిరెడ్డి, సూపర్డెంట్ శ్రీనివాసులు, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీశైలం డాక్టర్ అశ్రీతారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.




# మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి: ఉక్కుల అశోక్



ఇబ్రహీంపట్నం, మార్చి 25(క్రైమ్ మిర్రర్): రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి ఇచ్చి అభివృద్ధి కి సహకరించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ని,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని వేడుకొనుచున్నాము జిల్లా ప్రజలకు, నేతలకు ఉక్కుల అశోక్ సంకేతలు ఇతర కొన్ని జిల్లాకు ఇద్దరు, ముగ్గురు మంత్రులు ఉన్నారు. కానీ రంగారెడ్డి జిల్లా కు ఒక మంత్రి కూడా అవసరం లేదా రంగారెడ్డి జిల్లా నుండి గెలిచినా ఒకే ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి కి రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలి.కార్యాచరణ సిద్ధం చేస్తున్నా ఉక్కుల అశోక్ఉగాది పండుగ కు తీపి కబురు వస్తుంది అని ఆశిస్తున్నాము లేకుంటే నిరాహార దీక్ష వాల్ పోస్టర్ రిలీజ్ చేస్తాం. అసెంబ్లీ సమావేశాలు,పదోవ తరగతి పరీక్షలు తర్వాత ఏప్రిల్ మొదటి వారములో నిరాహార దీక్షఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడ గ్రామములోని గాంధీ విగ్రహం ముందు దీక్ష. మాల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వకుంటే ఆమరణ దీక్ష కు సిద్ధంతెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉక్కల అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర%శీ%లో కాంగ్రెస్ పార్టీ అధికారములోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా రంగారెడ్డి జిల్లాకు మంత్రి లేరని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, జిల్లా ప్రజలందరూ త్రీవ నిరుత్సాహములో ఉన్నారన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అధికారములోకి రావాలని ఎంతో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీ పదవులు నామినేట్ పదవులు రాక జిల్లాలోని ప్రజలందరూ జిల్లా అభివృద్ధి నోచుకోలేదని చాలా ఆందోళన చెందుతున్నారు రంగారెడ్డి జిల్లా అభివృద్ధి చెందాలంటే మాల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.జిల్లా కు మంత్రి పదవులు లేకుంటే రాబోయే స్థానిక లోకల్ బాడీ ఎన్నికలో ఇబ్బందులు కలుగుతాయాన్ని ప్రతి నాయకుడు కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు తెలంగాణ కు గుండె కాయ లాంటి రంగారెడ్డి జిల్లాకు ఇప్పటి వరకు మంత్రి లేకపోవడం కూడ నిరుత్సహానికి గురించేస్తుందిన్నారు. జిల్లాలో ఏ సమస్య ఉన్న మంత్రి కి చెప్పాలంటే జిల్లాకు మంత్రి పదవి లేదన్నారు. రంగారెడ్డి జిల్లా నుండి ఏకైక కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే గా గెలిచినా మాల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇచ్చి జిల్లా ప్రజలకు ఉగాది పండుగ సందర్భంగా తీపి కబురు చెప్పాలని కోరుతున్నాం జిల్లా మంత్రి ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో ప్రతి ఒకరికి అండగా ఉండి వారిని సర్పంచులుగా, ఏంపిటిసి లుగా, జెడ్పిటిసులుగా గెలిపించుకోవడానికి వెన్ను దండిగా ఉండి కృషి చేస్తామన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలి అన్నారు.

## మతిస్థిమితం లేని యువతని హాస్పిటల్ కి తరలించిన శిశు సంక్షేమ శాఖ ఎఫ్ఆర్ఓ స్వర్ణలత




పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ బ్యూరో: ఈ రోజు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు గత కొద్దీ రోజుల క్రితం పెద్దపల్లి కమాన్ దగ్గర మతి స్థిమితం లేని యువతీ దిక్కుతోచని స్థితిలో ఉందని సమాచారం తెలిసిన వెంటనే అక్కడికి చేరుకొని, అక్కడ చుట్టూ ప్రక్కన వారిని ఆమె వివరాలు తెలుసుకోవడానికి ప్రయత్తించగా ఆమె వారం రోజుల నుండి %వీ. దీ% ఫంక్షన్ దగ్గర ఉంటుందని తాను ఎక్కడి నుండి వచ్చిందో కుడా తెలీదని చెప్పడం తో వెంటనే ఆమె ని హైదరాబాద్ లో గల చోటుప్పల్ దగ్గర అమ్మ నాన్న ఆశ్రమానికి సఖి సిబ్బంది సహకారం తో తరలించడం జరిగింది. ఇందులో సఖి CA స్వప్న, సూపరింటెండెంట్ రాజయ్య,FRO స్వర్ణలత, పోలీస్ సిబ్బంది, సఖి MTS కవిత తదితరులు ఉన్నారు.



## పిట్లంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీని సందర్శించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి

**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీని మంగళవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ల వద్ద అవసరమైన రోడ్లు,తాగనీటి సౌకర్యం,వీధిలైట్లు తదితర అంశాల పైన కాలని వాసులు కామారెడ్డి లో సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీని సందర్శించి కాలని వాసులను ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.డబుల్ బెడ్ రూమ్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత శాఖ అధికారులకు సబ్ కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో పిట్లం మండల తహసిల్దార్ రాజ నరేందర్ గౌడ్,ఎంపీఓ రాము,పంచాయతీ కార్యదర్శి బలరాం,ఆర్ఐ సితాల్,వివిధ శాఖల అధికారులు,కాలని వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## ఫాస్టెస్ట్ చెస్ మేట్‌లో ప్రపంచ రికార్డు

### మిర్యాలగూడకు గర్వకారణం

### కార్తికేయకు ఎమ్మెల్యే బీఎల్ఆర్ అభినందనలు

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** ఫాస్టెస్ట్ చెస్ మేట్‌లో నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన మాస్టర్ గుండా కార్తికేయను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) ప్రత్యేకంగా అభినందించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్తికేయతో పాటు ఆయన తల్లిదండ్రులు మహేష్, చంద్రకళ, కోచ్ మాశెట్టి దివ్యశ్రీలను సన్మానించి స్వీట్లు తినిపించారు.తెలంగాణకు గర్వకారణంగా నిలిచిన కార్తికేయ, ఫాస్టెస్ట్ చెస్ మేట్‌లో 9 నిమిషాలు 41 సెకండ్లలో గేమ్ ముగించి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నారా దేవాన్ష్ 11.59 నిమిషాల రికార్డును అధిగమించాడు. 10 ఏళ్ల కార్తికేయ తన మేధస్సును పదును పెడుతూ ప్రపంచ రికార్డు సాధించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్తికేయ భవిష్యత్తులో చెస్ గ్రాండ్ మాస్టర్‌గా ఎదగాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఈ విజయంలో సహకరించిన కోచ్ మాశెట్టి దివ్యశ్రీని ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో డైమండ్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు లయన్ డైమండ్ మాశెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మహబూబ్ అలీ, బెజ్జం సాయి, జర్నలిస్టులు ఖాజ హమీదుద్దీన్, ఎండి అస్లాం, ప్రభ వెంకన్న, అయూబ్, మంద సైదులు, రాంప్రసాద్, మనోజ్, వేణురెడ్డి, నక్క శ్రీనివాస్, జయరాజ్, నాగేందర్ తదితరులు ఉన్నారు.



# సైబర్ క్రైమ్ పోలీస్ ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై చైతన్య పరిచేందుకు అవగాహన సదస్సు

**సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే www.cybercrime.gov.in నందు రిపోర్ట్ చేయండి మరియు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చెయ్యండి**



**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఈరోజు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఐపిఎస్.,గారి ఆదేశాల మేరకు రామగుండం VTC (Vocational Training centre%) గోదావరిఖని లో సైబర్ నేరాలపై, సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెడ్ కానిస్టేబుల్ %ూ%. శంకర్ గారి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు బెట్టింగ్ లు, డిజిటల్ అరెస్ట్, ముల్టీలెవెల్లింగ్ మార్కెటింగ్, అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రేడ్స్ లోన్ యాప్ ల, ఓటీపీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ ల గురించి, www. cybercrime. gov.in%, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్ధాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా https://cybercrime.gov.in/ ద్వారా ఫిర్యాదు చేయాలని బ్యాంక్ కస్టమర్ లకు సూచించారు. అవగాహన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అట్టెం. శంకర్, శేక్ రియాజ్, పెద్దలలిరామగుండం పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైమ్ పోలీస్ ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై చైతన్య పరిచేందుకు అవగాహన సదస్సు సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే www.cybercrime.gov.in నందు రిపోర్ట్ చేయండి మరియు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చెయ్యండి ఈరోజు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఐపిఎస్.,గారి ఆదేశాల మేరకు రామగుండం VTC (Vocational Training centre%) గోదావరిఖని లో సైబర్ నేరాలపై, సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెడ్ కానిస్టేబుల్ A. శంకర్ గారి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు బెట్టింగ్ లు, డిజిటల్ అరెస్ట్, ముల్టీలెవెల్లింగ్ మార్కెటింగ్, అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రేడ్స్ లోన్ యాప్ ల, ఓటీపీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ ల గురించి, www. cybercrime. gov.in%, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్ధాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా https://cyber-crime.gov.in%/ ద్వారా ఫిర్యాదు చేయాలని బ్యాంక్ కస్టమర్ లకు సూచించారు. అవగాహన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అట్టెం. శంకర్, శేక్ రియాజ్, పెద్దల సంతోష్, కానిస్టేబుల్స్, కీర్తి వెంకటేష్, తిరుపతి మరియు నిమ్మతి శ్రీని వాసు పాల్గొన్నారు. సంతోష్, కానిస్టేబుల్స్, కీర్తి వెంకటేష్, తిరుపతి మరియు నిమ్మతి శ్రీని వాసు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి విపీఓ సేవలు వినియోగించుకోవాలి

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



క్రైమ్ మిర్రర్, నల్గొండ బ్యూరో : జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు, ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి విలేజ్ పోలీసింగ్ వ్యవస్థ సేవలు వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. మంగళవారం నల్గొండ రూరల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామాన్ని సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విలేజ్ పోలీసింగ్ వ్యవస్థ ద్వారా ప్రజలు మెరుగైన సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. ప్రజలకు మరియు పోలీసులకు మధ్య సత్సంబంధాల ఏర్పాటు ద్వారా నేర నియంత్రణ సాధ్యం అవుతుందని తెలిపారు. గ్రామాల్లో కి కొత్తగా వచ్చే అనుమానితుల యొక్క సమాచారం ఎప్పటికప్పుడు గ్రామ ప్రజలు విలేజ్ పోలీస్ అధికారికి అందించడం ద్వారా గ్రామాల్లో జరిగే నేరాలు నిరోధించడానికి ఉపయోగపడతాయని అన్నారు. గ్రామంలో ఏ ఒక్క సమస్య ఉన్నా విలేజ్ పోలీస్ ఆఫీసర్ కు తెలియజేస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి మీ సమస్యలు సత్వరమే తీర్చడానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాల్లో సైబర్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా గాని మెసేజ్ ల ద్వారా గాని ప్రజల యొక్క సమాచారాన్ని అడిగితే ఎట్టి పరిస్థితులలో ఎవరికి సమాచారం అందించకూడదని అన్నారు. అలాగే యువత మాదక ద్రవ్యాలకి అలవాటు పడకుండా ఉండాలని సూచించారు. ఎవరైనా గ్రామంలో గాంజా ఇతర మాదకద్రవ్యాలు క్రయ విక్రయాలు చేస్తే వెంటనే సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, 2 టౌన్ సీఐ రాఘవరావు, రూరల్ ఎస్సై సైదా బాబు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు ధర్మోజి గూడెం గ్రామంలో బోరు వేయించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్, మార్చి 25, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామంలో వేసవికాలంలో ప్రజలు నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటి కొరత విషయం గుర్తించిన ధర్మోజి గూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తన నిధులతో ధర్మోజిగూడెం గ్రామంలో బోరు వేయించారు. బోరు వేయించగానే బోరు నుంచి సమృద్ధిగా వాటర్ రావడం జరిగింది. దీంతో గ్రామ ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, గ్రామ శాఖ అధ్యక్షులు వల్లబోతు నారాయణ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, గ్రామ కాంగ్రెస్ ఎన్నికల ఇంచార్జ్ కొయ్యడ సైదులు గౌడ్, మాజీ ఉప సర్పంచ్ లు కొంతం బుచ్చిరెడ్డి, కొంతం రామకృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఐతరాజు లింగస్వామి, ఊదరి లింగయ్య, ఊదరి భీమయ్య, సామిడి లింగారెడ్డి, చెన్నోజు విజయాచారి, ఎంగలి భీమ్ రెడ్డి, వల్లబోతు లింగయ్య, ఐతరాజు బాలయ్య, పిసాటి బాల్ రెడ్డి, దాసరి లింగయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది ఇజ్రాయిల్ హత్యకు నిరసనగా చౌటుప్పల్ కోర్టు ముందు ధర్నా

## చౌటుప్పల్ బారసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్




చౌటుప్పల్, మార్చి 25, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాది ఇజ్రాయిల్ హత్యకు నిరసనగా చౌటుప్పల్ కోర్టు ముందు చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేపట్టి కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బారసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. రోజురోజుకీ న్యాయవాదుల మీద దాడులు, హత్యలు పెరిగిపోతున్నాయని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అదేవిధంగా న్యాయవాది ఇజ్రాయిల్ మృతికి కారణమైన దస్తగిరిని వెంటనే శిక్షించాలని కోరారు. అదేవిధంగా కొయ్యలగూడెం గ్రామానికి చెందిన న్యాయవాది గడ్డం యాదగిరి గుండెపోటుతో అకాల మరణం చెందడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో భారసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, సహాయ కార్యదర్శి జల్లా రమేష్, కమిటీ సభ్యులు జక్కర్తి శేఖర్, అల్లి స్వాతి, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, ఎస్ఆర్ బిక్షపతి, బాల్యం వెంకట చలపతి, రాధాకృష్ణ, వాకిటి నరసింహారెడ్డి, చామట్ల జంగయ్య, పాల పరమేష్, గంగదేవి రవీందర్, కానుగు వెంకటయ్య, ఎండి ఖయ్యూం పాషా, దేశగోని శ్రీశైలం, మేడి సత్యనారాయణ,గర్దాసు రాఘవేంద్ర, పిట్టల భరత్ చంద్ర, ఎ.శంకర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



## జిల్లా కళాజాత బృందంచే ఆర్ఆర్ఆర్ కార్యక్రమం

### రోడ్డు ప్రమాదాల నిర్మూలనకై ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

### డిఎస్పీ రాజశేఖర్ రాజు

క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి: నల్లగొండ జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు మరియు మిర్యాలగూడ రూరల్ సీఐ పిఎన్డి ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం మాడుగులపల్లి పోలీస్ వారు మండలం పరిధిలోని చెరువుపల్లి గ్రామం రోడ్డులో నల్లగొండ జిల్లా కళాజాత బృందంచే ఆర్ఆర్ఆర్ కార్యక్రమం ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణకై మండల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కలిగి ఉండాలని కోరారు. రోడ్డు ప్రమాదాలే కాకుండా సైబర్ నేరాల బారిన పడకుండా, గంజాయి వల్ల యువతకు జరిగే నష్టాల గురించి ఎస్పీ తలపెట్టిన "మిషన్ పరివర్తన్", "మిషన్ పరివర్తన యువతేజం" కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాడుగులపల్లి మండలం ఎస్సై ఎస్ కృష్ణయ్య, స్టేషన్ పోలీస్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు..

## దేవుని హుండీని దొంగలించిన గుర్తుతెలియని వ్యక్తులు

**దేవాలయానికి కొద్ది దూరంలో హుండీని గుర్తించిన స్థానికులు...**

**పోలీసులకు ఫిర్యాదు...కేసు నమోదు.. మండల ఎస్సై ఎస్ కృష్ణయ్య**



క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి: గుర్తు తెలియని వ్యక్తులు శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో హుండీని దొంగలించిన ఘటన మాడుగులపల్లి మండలం కేశవపురం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంగా... నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం పరిధిలోని కేశవపురం గ్రామంలో ఉన్న శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి దేవుని హుండీని దొంగలించారని, దొంగతనానికి గురైన హుండీ ని దేవాలయానికి కొద్ది దూరంలో ఉన్న వాగు పక్కన గుర్తించినట్లు తెలిపారు. ఆ హుండీలో సుమారుగా 3 వేల రూపాయలు ఉండవచ్చునని ఫిర్యాదుదారుడు నిర్గటి రామ్ రెడ్డి తెలిపినట్లు అట్టి ఫిర్యాదు పై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు మండల ఎస్ఐ ఎస్ కృష్ణయ్య తెలిపారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

విలేకరులు కావలెను

క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.

93934 46188



# మహిళా రైతులకు 50 శాతం రాయితీ

## మొత్తం 27 వ్యవసాయ పనిముట్లు

## మార్చి 26 లోపు దరఖాస్తు చేసుకోవాలి

## వ్యవసాయ అధికారి ఎం. శివరాం కుమార్

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మాడుగులపల్లి:** మహిళా రైతులకు ఎస్ఎమ్ఎఎమ్(%వాహీూవీ%) పథకం ద్వారా 50 శాతం రాయితీ పై వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి గల మహిళా రైతులు మార్చి 26వ తారీకు లోపు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎం.శివరాం కుమార్ తెలిపారు. మంగళవారం నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మొత్తంగా 27 వ్యవసాయ పనిముట్లు మాడుగులపల్లి మండలానికి మంజూరైనట్లు తెలిపారు. ఆసక్తి గల మహిళా రైతులు మార్చి 26వ తారీకు లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుకు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ట్రాక్టర్ ఆర్.సీ జిరాక్స్ (ట్రాక్టర్ సంబందిత పనిముట్లకు మాత్రమే), రెండు పాస్ పోర్టు సైజ్ ఫోటో తో వీలైనంత త్వరగ మీ క్లస్టర్ పరిధిలో గల వ్యవసాయ విస్తరణ అధికారులకు అప్లికేషన్ అందజేయాలని కోరారు. పట్టాదారు పాసు బుక్ మహిళా రైతుల పేరు మీదనే ఉండాలని తెలిపారు...

కేటగిరి వైజ్ గా మండలానికి మంజూరైన పరికరాలు
1.బ్యాటరీ స్ప్రేయర్లు -7 (జనరల్ -6,SC-1),
%2.పవర్ స్ప్రేయర్లు- 7 (జనరల్-6, SC%-1),
3.రోటోవేటర్సు - 5 (జనరల్-4, %ాజ-1),
%4.సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్ - 1 (జనరల్),
5.డిస్క్ హారో/కల్టివేటర్ /ఎం.బి ప్లౌ/చక్రాలు - 5 (జనరల్-4, %ాజ-1),
6.బండ్ ఫార్మర్ - 1(SC),
7.బ్రష్ కట్టర్ - 1 (జనరల్ ),

# నేడు 5 గంటలు విద్యుత్ సరఫరా బంద్

## ప్రజలు, రైతులు విద్యుత్ అధికారులకు సహకరించాలి

## వేములపల్లి ఏఈ బి. నాగరాజు

క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి: నేడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉన్నట్లు మండల విద్యుత్ ఏఈ బి. నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.. నల్గొండ జిల్లా వేములపల్లి మండలం పరిధిలోని లక్ష్మీదేవిగూడెం గ్రామ సబ్ స్టేషన్ లో 11 కెవి ఎక్స్టెన్షన్ వర్క్ ఉన్నందున 33/11 కె.వి లక్ష్మీదేవి గూడెం సబ్ స్టేషన్ నుండి వచ్చే అన్ని ఫ్లిడర్లకు నేడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 5 గంటలు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉన్నట్లు తెలిపారు.గృహ,వాణిజ్య,ఇండస్ట్రియల్ వినియోగదారులు మరియు రైతులు విద్యుత్ అధికారులకు,సిబ్బందికి సహకరించాలని కోరారు..

# తోపుడుబండ్ల వ్యాపారులకు న్యాయం చేయాలి

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను పూర్తిచేసి చిరు వ్యాపారులకు అందించాలి

## సిపిఎం చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్




చౌటుప్పల్, మార్చి 25, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): చౌటుప్పల్ మున్సిపాలిటీలో హైవే విస్తరణలో భాగంగా సర్వీస్ రోడ్ లో ఉన్న తోపుడుబండ్లు, పండ్లు, పూలు, కూరగాయలు అమ్ముకునేవారు, చెప్పులు కుట్టుకునే వారు, కొబ్బరి బోండాలు అమ్ముకునేవారు, మిర్చి బండి, తమలపాకులు అమ్ముకునే చిరు వ్యాపారుల వందల కుటుంబాలు వీదినపడ్డాయని అన్నారు. ఈ చిరు వ్యాపారస్తులకు అసంపూర్తిగా ఉన్నటువంటి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి చిరు వ్యాపారులకు అందించాలని డిమాండ్ చేశారు. మంగళవారం కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఉన్న సమస్యల పరిష్కారానికై సిపిఎం పోరుబాటలో భాగంగా 20 వార్డుల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సర్వేలో భాగంగా తోపుడుబండ్ల నడుపుకునే వారు, చిరు వ్యాపారస్తులు వారి సమస్యలు చెప్పుకొని తమకు న్యాయం చేయాలని కోరారని అన్నారు. గత ప్రభుత్వం తంగడపల్లి రోడ్డులో గల ఫారెస్ట్ లో కొంత స్థలాన్ని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ గా శంకుస్థాపన చేసి అందులో చిరు వ్యాపారస్తులకు అన్ని వసతులతో కూడిన భవనాన్ని నిర్మాణానికి ప్రారంభించి అసంపూర్తిగా పనులు మధ్యలో ఆగిపోవడం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మార్కెట్ ను పూర్తిచేసి తోపుడు బండ్లు. చిరు వ్యాపారస్తులకు అందివ్వాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు బత్తుల దాసు, బావండ్లపల్లి స్వామి, ఆకుల ధర్మయ్య, పర్నిధర్మారెడ్డి, బాతరాజు దశరథ, బొడ్డు అంజిరెడ్డి, చికూరు ఈదయ, సప్పిడి శ్రీనివాసరెడ్డి, చిలువేరు జంగయ్య, కృష్ణ, మోగుదాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం







**చౌటుప్పల్, మార్చి 25, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో మంగళవారం శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా దేవస్థాన కమిటీ నిర్వహించారు. మంగళవారం స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం సుప్రభాతం, గణపతి పూజ, నవగ్రహ పూజ కార్యక్రమం నిర్వహించడం నిర్వహించారు. ఉదయం 10:30 కు స్వామివారి ఎదుర్కోలు కార్యక్రమం దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించి, 11:30 నిమిషాలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం చిన్నారుల కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కళ్యాణ మహోత్సవంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్, పాల్గొని స్వామివార్లకు కన్యాదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం, ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి, ఊదరి శ్యాంసుందర్, ఉప్మాగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, కోశాధికారి కానుగు శేఖర్ ముదిరాజ్ సహాయ కార్యదర్శి తొర్పునూరి మల్లేష్ గౌడ్, ప్రచార కార్యదర్శి తొర్పునూరి నరసింహ గౌడ్, ఆరుట్ల లింగస్వామి, సంస్కృతిక కార్యదర్శులు ఎలుక రాజు మల్లేష్ , గట్టు పవన్, కార్యవర్గ సభ్యులు ఉదరి యాదయ్య, అనంతుల నరసింహ, నకిరేకంటి శ్రీశైలం, చెవ్వగొని మహేష్, చామకూర రాజయ్య, బడుగు పద్మ, ఉయ్యాల పల్లవి, ఎదునోజు చంద్రశేఖర్ చారి, ధర్మకర్తలు బత్తుల శ్రీశైలం గౌడ్, బోయ రామచంద్రం, బడుగు మాణిక్యం, పాలడుగు వెంకన్న, గుజ్జుల సురేందర్ రెడ్డి, ఊదరి మారయ్య, గౌరవ సలహాదారులు చింతల దామోదర్ రెడ్డి, చిక్క నరసింహ, నాంపల్లి శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, దాచపల్లి రాజు, నల్ల గణేష్, ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శాస్త్రి, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విధేయుడిని కోల్పోయాం ః కె ఎల్ ఆర్



ఇజ్రాయిల్ పార్థివదేహంపై పార్టీ జెండా ఉంచిన నేతలు



## తుమ్మలూరు తన నివాసంలో నివాళులు అర్పించిన హస్తం శ్రేణులు

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ విధేయుడు, సీనియర్ నాయకులు ఎర్రబాపు ఇజ్రాయిల్ ను కోల్పోవటం వ్యక్తిగతంగా, పార్టీకి తీరని లోటని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.తుమ్మలూరు నివాసంలో ఇజ్రాయిల్ పార్థివదేహానికి పూల మాలలు వేసి.. కాంగ్రెస్ జెండా ఉంచి కేఎల్ఆర్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి ఇజ్రాయిల్ అన్నారు.కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని లక్ష్మారెడ్డి ప్రార్థించారు. క్రిస్టియన్ సంప్రదాయం ప్రకారం జరుగుతున్న అంతిమయాత్రలో కేఎల్ఆర్ పాల్గొన్నారు.ఇజ్రాయిల్ కు నివాళులు అర్పించిన వారిలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, మహిళా నేతలు ఉన్నారు.

# భాజపా ఆధ్వర్యంలో పలు గ్రామాలలో ప్రజాభిప్రాయ సేకరణ

## భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత



**చౌటుప్పల్, మార్చి 25, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల సందర్భంగా అనేక హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 15 నెలలు గడిచినా, ఇచ్చిన హామీలను, 6 గ్యారంటీ లను నెరవేర్చకపోవడంతో చౌటుప్పల్ మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని అల్లాపురం, పెద్ద కొండూరు గ్రామాలలో ప్రజలలో చైతన్యం తీసుకువచ్చేందుకు మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 2500, వృద్ధాప్య పింఛన్లు చేయూత 4000, విద్యార్థినులకు స్కూటీలు, రైతు భరోసా పథకాల పై ప్రజలలో చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రజల నుండి ప్రజాభిప్రాయ దరఖాస్తుల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. అట్టి దరఖాస్తు లను మండల రెవెన్యూ అధికారులకు, ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ లకు అందజేస్తామని తెలిపారు. 6 గ్యారంటీల పథకాలు అమలు చేసే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం వలన ప్రజల నుండి మంచి స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడలు బిక్షం గౌడ్, యాదయ్య, చినుకని మల్లేశం, యాదవ్, కంది లక్ష్మారెడ్డి, రమేష్, దుర్గం కృష్ణ, దిండు భాస్కర్, పబ్బు వంశీ, ఫక్కీరు శ్రీనివాసరెడ్డి, నూనె సహదేవ్, నూనె మాధవి, కట్ట కృష్ణ, పబ్బు వంశీ, అల్మాస్ పేట గౌతమ్, పి శ్రీనివాస్ చారి, రేవల్లి స్వప్న, కొయ్యడ స్వామి, సామ పెద్ది రెడ్డి, కిరణ్ కుమార్, ఏనుగు అంజిరెడ్డి, కొలను జనార్ధన్ రెడ్డి, టేకుల పెంటారెడ్డి, పాన్ రెడ్డి, ఫక్కీరు వెంకటరెడ్డి, గుర్రం రవీందర్, తేలుకుంట్ల శ్రీధర్, దేశబోయిన కృష్ణ యాదవ్, మోర నగేష్, కాయితి యాదయ్య గౌడ్, గూడూరు భూపాల్ రెడ్డి, ఎదుగాని శ్రీనివాస్, వికాస్, ఎండి షరీప్, బత్తుల తిరుమలేష్, పాలకూర్ల ప్రవీణ్, పాలెం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రావిర్యాల గ్రామ సమస్యలపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి

## పాఠశాలను ,మార్కెట్ ను, రొడ్లని సందర్శించిన కమిషనర్ వాణి రెడ్డి



మహేశ్వరం ప్రతినిది (క్రైమ్ మిర్రర్): తుక్కుగూడ మున్సిపాలిటీలో పరిధిలోని రావిర్యాలలొ వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలు, రావిర్యాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సరైన మౌళిక సదుపాయాలు లేక తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు, వీధి దీపాలు, కూరగాయల విక్రయ మార్కెట్ ను వినియోగించుకునేలా, వేగ నియంత్రణ కోసం స్పీడ్ బ్రేకర్స్ వేయాలని సోమవారం కమీషనర్ దృష్టికి తీసుకెళ్లిన కాంగ్రెస్ నాయకులు ,వెంటనే స్పందించి మంగళవారం రావిర్యాల గ్రామానికి విచ్చేసిన కమిషనర్ గ్రామ ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను పరిశీలించి త్వరలోనే గ్రామ సమస్యలను పరిష్కరిస్తానని కమీషనర్ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దక్షిణాదిలో డీలిమిటేషన్ కాక

## హుటాహుటిని ఢిల్లీకి పళనిస్వామి

**చెన్నై, (క్రైమ్ మిర్రర్):** దక్షిణాదిలో డీలిమిటేషన్ వ్యవహారం కాకరేపుతున్న తరుణంలో అన్నాడిఎంకె ప్రధాన కార్యదర్శి, మాజీ సిఎం పళని స్వామి హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరారు. ఇప్పటికే తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో కేంద్రంపై పోరాటానికి దిగారు. ఇప్పటికే పార్లమెంట్ ఉభయసభల్లో డీఎంకే సభ్యులు పోరాటం చేస్తున్నారు. ఇటీవల చెన్నై వేదికగా దక్షిణాది రాష్ట్రాల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ, కర్ణాటక, కేరళ, ఒడిశా, పంజాబ్ నుంచి ముఖ్యమంత్రులు, డిప్యూటీ- సీఎంలు హాజరై తమ గళాన్ని తెలియజేశారు. డీలిమిటేషన్‌తో ఏర్పడే విపత్తును గురించి ప్రస్తావించారు. తదుపరి సమావేశాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభ కూడా ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రచిస్తున్నారు. ఇదిలా ఉంటే డీలిమిటేషన్‌పై ఉద్యమం ఉధృతం అవుతున్న వేళ బీజేపీ అధిష్టానం అప్రమత్తం అయింది. తమిళనాడు అన్నాడీఎంకే ప్రధాని కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి పళినిస్వామికి కబురు పంపింది. దీంతో ఆయన అత్యవసరంగా దేశ రాజధాని ఢిల్లీకి బయల్దేరారు. ఢిల్లీలో బీజేపీ అగ్ర నేతలను కలిసే అవకాశం ఉంది. సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసే ఛాన్సుందని తెలుస్తోంది. అంతేకాకుండా వచ్చే ఏడాదే అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో మరోసారి బీజేపీ-ఏఐడీఎంకే పొత్తు ఉండే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇక పర్యటనలో భాగంగా ఢిల్లీలో ఏఐడీఎంకే పార్టీ ఆఫీసును ఈపీఎస్ ప్రారంభించనున్నారు.

# పథకాల సమర్థ అమలుకు చర్యలు

## రెండు రోజుల సదస్సులో దిశా నిర్దేశం

## కలెక్టర్ సదస్సులో సిఎస్ వెల్లడి

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** సంక్షేమ అభివృద్ధి పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా నిర్దేశిత లక్ష్యాల సాధనకు కలెక్టర్లకు తగిన దిశానిర్దేశర చేయడం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్నారు. అదే విధంగా ఆయా పథకాలు, కార్యక్రమాలపై పూర్తి అవగాహన కల్పించేందుకు ఈరెండు రోజుల సమావేశంలో కృషి చేయడం జరిగుతుందని పేర్కొన్నారు. కలెక్టర్ల సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు- జరిగే కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా నిర్దేశిరచుకున్న లక్ష్యాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశనర చేయడం జరుగుతుందని తెలిపారు. వివిధ పథకాలు, కార్యక్రమాల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లేదా ముఖ్య కార్యదర్శి లేదా కార్యదర్శి స్థాయి అధికారిని జిల్లా ఇన్చార్జి గా నియమించడం జరిగిందని చెప్పారు. ఈసమావేశంలో జిల్లాల వారీగా జిల్లా కార్యాచరణ ప్రణాళికల గురించి కలెక్టర్లు ప్రెజెంటేషన్ ఇస్తారని సిఎస్ చెప్పారు.అదే విధంగా వాట్సాప్ గవర్నెన్స్,గ్రీవియెన్స్ రిడ్రస్సల్ విధానం, భూ సంబంధిత అంశాలు,సమ్మర్ కార్యాచరణ ప్రణాళికపై చర్చించడం జరుగుతుందని అన్నారు. పియం సూర్య ఘర్ పథకం కింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల రూప్ టాప్ సోలార్ విద్యుత్ తయారీ యూనిట్లు- ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని ఆలక్ష్య సాధనకు కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.అంతేగాక వివిధ ఉత్తమ విధానాలను అవలంభించడం ద్వారా మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్లకు సిఎస్ స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు- జరుగనున్న 3వ జిల్లా కలెక్టర్ల సమావేశం ప్రారంభమైంది.

# ఛత్తీస్‌గడ్ ఎన్‌కౌంటర్‌లో మరో ముగ్గురు మావోల హతం

**రాయపూర్, (క్రైమ్ మిర్రర్):** ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులను మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... యాంటీ మావోయిస్ట్ ఆపరేషన్‌లో భాగంగా భద్రతా దళాలు దంతెవాడ, బిజాపూర్ జిల్లాల సరిహద్దులో ఉన్న అడవిలో ఈరోజు ఉదయం 8 గంటల సమయంలో కాల్పులు జరిపారు. మావోయిస్టులకు, భద్రతా దళాలకు జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. సంఘటనా స్థలం నుంచి ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలతోపాటు- తుపాకులను, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు- పోలీసులు తెలిపారు. ఇంకా ఆపరేషన్ కొనసాగుతుందని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసు అధికారులు తెలిపారు.

# ఏప్రిల్‌లో మెగా డిఎస్సీ





**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. మెగా డీఎస్సీపై ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేశారు. మంగళవారం కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడుతూ.. డీఎస్సీపై స్పష్టత ఇచ్చారు. ఏప్రిల్ మొదటి వారంలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ప్రకటిస్తామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణతోనే డీఎస్సీ పోస్టుల భర్తీ ఉంటుందన్నారు. పాఠశాలల ప్రారంభం నాటికి పోస్టింగ్‌లు ఇవ్వాలని నిర్ణయించినట్లు- ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే మే నెల నుంచి తల్లికి వందనం పథకం అమలు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సచివాలయంలో రెండు రోజుల పాటు జరగనున్న కలెక్టర్ల సదస్సులో మాట్లాడుతూ.. కలెక్టర్లు జిల్లా ముఖ్య నిర్వహణా అధికారులు అంటూ..ఏసీ రూమ్‌లకు కలెక్టర్లు పరిమితం కావద్దన్నారు.. సమస్యల పరిష్కారంలో కలెక్టర్లది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యమని వెల్లడించారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని అందరం కలిసి గాడిలో పెట్టాలన్నారు. రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ విధానమని తెలిపారు. కలెక్టర్లు దర్పం ప్రదర్శించడం కాదని.. క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. సంక్షేమ పథకాలు లేకపోతే పేదరిక నిర్మూలన జరగదన్నారు. సంక్షేమం అమలు చేయాలంటే అభివృద్ధి జరగాలని అన్నారు. అప్పులు తెస్తే ఎంతకాలం కొనసాగిస్తామని ప్రశ్నించారు.వైసీపీ ప్రభుత్వ పాలనను ప్రజలు ఆమోదించలేదని.. అందుకే ప్రజలు కూటమికి తిరుగులేని తీర్పు ఇచ్చారన్నారు. ఐదేళ్లకు ఒకసారి ప్రజలు తీర్పు ఇస్తారన్నారు. 9 నెలల్లో అనేక హామీలు అమలు చేస్తూ వస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా రూ.4 వేలు పింఛన్ లేదు.. మనం ఇస్తున్నామన్నారు. దివ్యాంగులకు పింఛన్ రూ.6 వేలకు పెంచామని చెప్పుకొచ్చారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అని అన్నారు. ప్రపంచంలోనే బెస్ట్ మోడల్‌తో అమరావతి అభివృద్ధి జరుగుతుందన్నారు. అన్న క్యాంటీన్లతో రూ.5కే భోజనం అందిస్తున్నామని.. దీపం-2 కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. చెత్త పన్నును తొలగించామని తెలిపారు. 2027కు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడించారు. విజన్ 2047పై ప్రధానంగా కలెక్టర్లు దృష్టి పెట్టాలన్నారు.. పెన్షన్లను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది అన్నారు.. సోలార్ పవర్‌లో భాగంగా 20 లక్షల మందికి సోలార్ పవర్ ఇవ్వడంలో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. భవిష్యత్ ను ప్లాన్ చేసే పనిలో కలెక్టర్లు ఉండాలని స్పష్టం చేశారు.. ప్రజల్లో అత్యంత ప్రభావం కలిగించే వ్యక్తి కలెక్టర్.. కెరీర్‌లో కలెక్టర్... చీఫ్ సెక్రెటరీకి ఇవే ముఖ్యం అన్నారు.. ఇక, రొటీన్‌గా ఉంటే ఏడాది అవుతుంది.. మరో నాలుగేళ్లు కూడా గడిచిపోతాయి అన్నారు. ఈ ప్రభుత్వం.. సంక్షేమం.. అభివృద్ధి.. సుపరిపాలన... ఈ మూడు గుర్తుండాలి.. ప్రజలు ఆనందంగా ఉండాలంటే సంక్షేమం కావాలి.. పెన్షన్ల విషయంలో ప్రభుత్వం చాలా ఉదారంగా ఉంది.. కేవలం పెన్షన్ల కోసం ఏడాదికి 33 వేల కోట్లు అవుతోందని వెల్లడించారు. అమరావతి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. ప్రజల్ని ప్రోగ్రెస్ లో భాగస్వామ్యం చేయాలన్నారు.. 20 లక్షల మందికి సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు- చేస్తాం.. ఎట్టి పరిస్థితుల్లో కలెక్టర్లు.. సోలార్ రూఫ్ టాప్ పై దృష్టి పెట్టాలన్నారు.. ప్రీ మాన్‌సూన్ పోస్ట్ మాన్‌సూన్ పై దృష్టి సారించాలి.. ప్రతి జిల్లా కలెక్టరు అరకు కాఫీ పై ఫోకస్ చేయాలన్నారు.. మరోవైపు, మే నెలలో తల్లికి వందనం ఇస్తాం.. త్వరలో విధి విధానాలు వస్తాయని తెలిపారు. 26 జిల్లాల కలెక్టర్ల పెర్ఫామెన్స్ పై సమీక్ష జరుగుతుందన్నారు. స్వర్ణాంధ్ర 2047.. వికసిత్ భారత్ పై ప్రధాని నరేంద్ర మోడీ దృష్టి పెట్టారు.. అందుకు అనుగుణంగా.. 175 నియోజకవర్గాలకు విజన్ డాక్యుమెంట్‌లు ఉంటాయన్నారు.. ఎమ్మెల్యే ఆ నియోజకవర్గానికి చైర్మన్ గా ఉంటారని తెలిపారు సీఎం చంద్రబాబు.. గత పాలనతో విసిగి మాకు విస్తృత మద్దతు ఇచ్చారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించే పక్రియ చేపట్టాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందాలని అన్నారు.మే నెలలో తల్లికి వందనం పథకం ప్రారంభిస్తాం. రూ.15 వేల చొప్పున.. ఎంత మంది పిల్లలుంటే అంతమందికి ఇస్తాం. పాఠశాలలు తెరిచేలోగా ఈ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తాం. అయోమయంలో పడేసిన పోలవరం ప్రాజెక్టును గాడిన పెట్టాం. రాజధాని అమరావతి ప్రాజెక్టును 2027లోగా పూర్తి చేస్తాం. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ వంటి సంస్థల నుంచి ఆర్థిక సహకారం తీసుకుంటున్నాం. ల్యాండ్ మానిటైజేషన్ ద్వారా ఈ అప్పులు తీర్చేస్తామని అన్నారు. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ప్రణాళికలు చేరాల్సిందే.

# గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రాజధాని నిర్మాణంలో ఆలస్యం

## ఇంతవరకు రాజధానిలేని రాష్ట్రంగా ఏపీ

## అమరావతిలో పర్యటించిన మంత్రి నారాయణ

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర విభజన జరిగి సుమారు తొమ్మిదేళ్లు అవుతున్నా ఇంకా ఏపీకి రాజధాని లేదని, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాజధాని నిర్మాణం మరింత ఆలస్యమైందని మంత్రి నారాయణ అన్నారు. ఏపీ రాజధాని అమరావతిలో నారాయణ మంగళవారం పర్యటించారు. ఇప్పటికే పలు పనులకు టెండర్లు ప్రక్రియ పూర్తి చేశారు. నిర్మాణంలో ఉన్న కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శుల బంగ్లాలను, సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఏ రాష్ట్రానికి అయినా రాజధాని అవసరమని, ప్రస్తుతం రాజధాని లేని రాష్ట్రం ఏపీ మాత్రమేనని అన్నారు. గత టీడీపీ హయాంలో రూ. 43 వేల కోట్లకు టెండర్లు పిలిచామని, అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆల్ ఇండియా సర్వీస్ భవనాలు దాదాపు పూర్తయ్యాయని తెలిపారు. కానీ గత ప్రభుత్వం ఇవేమీ పట్టించుకోలేదని మంత్రి నారాయణ విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా అనేక ఇబ్బందులు వచ్చాయన్నారు. ఐఐటీ మద్రాస్‌ను పిలిచి బిల్డింగ్ నాణ్యత పరిశీలించి, కాంట్రాక్టర్లతో చర్చించి కొన్ని సమస్యలు పరిష్కరించామన్నారు. 90 శాతం పనులు టెండర్లు పూర్తి అయ్యాయన్నారు. మొదట క్లీనింగ్‌తో పనులు మొదలు అయ్యాయన్నారు. ఇవాళ సెక్రెటరీ.. ప్రిన్సిపాల్ కార్యదర్శి బంగళాలు పరిశీలించామన్నారు. 186 బంగాళాలు మంత్రులు, జడ్జీలు, కార్యదర్శులు ప్రధాన కార్యదర్శులకు వస్తున్నాయన్నారు. గెజిటెడ్ అధికారులకు 1440,ఎన్జీవోలకు 1995 నిర్మాణాలు వస్తున్నాయని తెలిపారు. అలాగే హై కోర్ట్ 16.85 లక్షల చదరవు అడుగులు వస్తుందన్నారు. అసెంబ్లీ 250 మీటర్ల ఎత్తులో ఉంటుందని, 15 రోజుల్లో కాంట్రాక్టర్ల మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని నారాయణ తెలిపారు. ప్రజలపై ఒక్క పైసా భారం కూడా లేకుండా రాజధాని నిర్మాణం పూర్తి అవుతుందని, వరల్డ్ బాంక్.. ఎడిబి నుంచి రుణాలు తీసుకున్నామని మంత్రి నారాయణ తెలిపారు. ల్యాండ్ వాల్యూ పెరిగిన తర్వాత. అప్పు తీర్చడం జరుగుతుందన్నారు. ప్రజల డబ్బు వృధా చేస్తున్నారని ప్రతిపక్షం చెబుతోందని.. ఇది సరికాదని మంత్రి అన్నారు. మరోవైపు విశాఖ జిల్లా, భోగాపురం ఎయిర్ పోర్ట్ రోడ్ల వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు వస్తాయని మంత్రి నారాయణ అన్నారు. ఇందుకోసం రోడ్ల విస్తరణ చేయాల్సి ఉందని అన్నారు.ఈ ప్రాంతాల్లో తాగునీటి సమస్య కూడా ఎక్కువగా ఉందని తెలిపారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ, ఇతర ట్రాఫిక్ సమస్యలపై నాలుగు రోజుల క్రితం విశాఖ స్థానిక నేతలతో చర్చించామన్నారు.



# పేదరిక నిర్మూలనకు కృషి జరగాలి

## ఐక్యరాజ్యసమితి సూచనలు శిరోధార్యం కావాలి



**న్యూఢిల్లీ (క్రైమ్ మిర్రర్):** మనిషి ఎదుగడానికి అభివృద్ధి మార్గాలు తెరిచి పెట్టడమే పేదరిక నిర్మూలన పథకాల లక్ష్యం కావాలని ఐక్యరాజ్య సమితి ఘోషిస్తున్నది. ఈ భావనతోనే అభివృద్ధి వ్యూహాలకు రూపకల్పన చేశారు. గతంలో ఉమ్మడి రాష్ట్ర పాలకులకు ప్రచారార్భాటమే తప్ప పేదరిక నిర్మూలన పట్ల చిత్తశుద్ధి ప్రకటించలేదు. అందుకే ప్రజలకు దానిపై ఆసక్తి కూడా క్రమంగా తగ్గుతూ వస్తోంది. బడ్జెట్ అంటే సంవత్సరానికొక్కమారు ప్రభుత్వాలు చట్టసభల్లో ప్రవేశపెట్టే తద్దినంగా ప్రజలు భావించే స్థితి వచ్చిందంటే దానికి కారణం పాలకులు వాటిని వాస్తవ పరిస్థితులకు దూరంచేసి అంకెల గారడీగా మార్చడమే. పేదల సంక్షేమానికి పెద్దపీట వేయడం, వ్యవసాయం దాని అనుబంధ రంగాలకు జవజీవాలు సమకూర్చడం, కులవృత్తులకు ఆలంబన, గ్రామీణ సమాజాన్ని అభివృద్ధి కాముకమైనదిగా చూడటం మొదలైనవన్నీ ఆర్థిక ప్రగతికి దోహద పడతాయి. పదేళ్లపాటు నిరాఘాటంగా పాలన చేసిన కాంగ్రెస్ దేశాన్ని, రాష్ట్రాలను సర్వనాశనం చేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దిగజారింది. కులవృత్తులకు ప్రాధాన్యం లేకుండా పోయింది. చిన్ననీటి పారుదల రంగం వట్టి పోయింది. ప్రాజెక్టులు, మేఘమధనం పేరుతో ఉమ్మడి ఎపిని దోచుకుతిన్నారు. అయితే ఇలాంటి వారే ఇప్పుడు గగ్గోలు పెడుతన్నారు. గతంలో బడ్జెట్‌లో కేటాయింపులు ఘనంగా చూపించడం ఖర్చుల్లో కోతలు పెట్టడం ప్రభుత్వాల ఘన కార్యాలుగా చెప్పుకున్నారు. బడ్జెట్‌లో తాయిలాలు ప్రకటించడం, భారాలు తరువాత వేయడం కూడా మరో ఎత్తుగడ వేయడం కాంగ్రెస్ హయాంలో జరిగిందని చెప్పడానికి అనుమానాలు అక్కర్లేదు. వార్షిక బడ్జెట్‌లో ఇలాంటి విన్యాసాలన్నిటినీ గతంలో ప్రదర్శించారు. బడ్జెట్ అంకెలకూ వాస్తవ ఖర్చులకూ సంబంధం లేకుండా ప్రభుత్వ వ్యవహారాలు నడిచాయి. సామాజికాభివృద్ధిని ఆర్థిక కోణంలోనే చూడలేము. పారిశ్రామికాభివృద్ధి ఒక్కటే కొలమానం కాదు. సమాజ సంపూర్ణ వికాసమే అసలైన అభివృద్ధి అని గుర్తిస్తేనే ముందుకు సాగుతాం. గ్రామీణ శ్రామిక సమాజ శక్తియుక్తులను సంపూర్ణంగా వినియోగంలోకి తేవడానికి బృహత్ ప్రయత్నం సాగడం ముఖ్యం. అభివృద్ధి ముసుగు తొడిగిన విదేశీ ఆర్థికవేత్తల సలహాలు, ఆధునికత పేర అడుక్కు తెచ్చుకున్న ఆర్థిక నమూనాలు కాదు మనకు కావలసింది. మన సమస్యలకు మన దేశీ య విధానాలలోనే పరిష్కారం సాధించాలన్న దృక్పథంతో ముందుకు సాగుతున్న తీరు ముదావహం. రైతులు, గొర్రెల పెంపకం దారులు, చేపలు పట్టేవారు, కంసాలి, కమ్మరి, వడ్రంగి వంటి విశ్వకర్మవర్గీయులు, నేతపనివారు- ఇట్లా సమస్త వృత్తుల సమాహారమే గ్రామీణ సమాజం. వీరందరికి కులవృత్తులలో తరతరాలుగా పెంపొందించుకున్న అపారమైన నైపుణ్యం ఉంటుంది. ఉన్నత విద్యావంతులు కూడా వృత్తి నైపుణ్యంలో వీరికి సరితూగ లేరు. గ్రామీణ సమాజంలో అపారంగా ఉన్న మానవ వనరులను, వృత్తి నైపుణ్యాన్ని తగురీతిలో ఉపయోగంలోకి తేవడమే లక్ష్యమని గమనిస్తే తెలిసిపోతుంది. ఓ రకంగా గతంలో కన్నా మేలైన కార్యక్రమాలు సాగుతున్నాయి. ఇదంతా అభివృద్ధి నిర్మాణంలో భాగంగా సాగుతున్నదని గుర్తించాలి.

# వల్లభనేని వంశీ రిమాండ్ పొడిగింపు



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీకి విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు రిమాండ్ పొడిగించింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనలో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఏప్రిల్ 8 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ కోర్టు ఆదేశించింది. ఆయనతో పాటు మరో నలుగురు నిందితులను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. ఏ-1 వల్లభనేని వంశీ మోహన్, ఏ-4 గంటా వీర్రాజు, ఏ-7 ఎలినేని వెంకట శివరామకృష్ణ ప్రసాద్, ఏ-8 నిమ్మల లక్ష్మీపతి, ఏ-10 వేల్పూరు వంశీలను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. దీంతో వీరికి ఏప్రిల్ 8 వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయాధికారి ఆదేశాలు జారీ చేశారు. విచారణ సమయంలో వంశీని న్యాయాధికారి నేరుగా పలు ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. జైల్లో సౌకర్యాలు ఎలా ఉన్నాయని ఆరా తీశారు న్యాయాధికారి. గతంలో అనారోగ్యం దృష్ట్యా వేసిన పిటిషన్‌లపై మంచంతో పాటు పరుపు, దిండు కూడా అనుమతిస్తూ కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయనే దానిపై న్యాయాధికారి ఆరా తీయగా సింగిల్ బ్యారెక్‌లో ఉన్నందున ఇబ్బందిగా ఉందని, వేరే బ్యారెక్ మార్చాలని లేదా.. ఇప్పటికే తనతో పాటు రిమాండ్‌లో ఉన్న వారిలో ఒకరిని కాని ఇద్దరిని కానీ ఉంచే వెసులుబాటు కల్పించాలని న్యాయాధికారికి వంశీ విజ్ఞప్తి చేశారు.



# మొదటి సినిమాలో ఏ హీరోతో డేట్ చేయొద్దని రూల్ : నిధి అగర్వాల్

సవ్యసాచి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది యువ కథానాయకి నిధి అగర్వాల్. ఈ సినిమా అనంతరం మిస్టర్ మజ్ను చేసిన కూడా రెండు సినిమాలు పెద్దగా బ్రేక్‌ని అందించలేకపోయాయి. అయితే పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్‌శంకర్'తో బ్లాక్‌బాస్టర్ హిట్ కొట్టేసింది ఈ భామ. ఆ తర్వాత తెలుగుతో పాటు తమిళ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే ఈ భామ తన కెరీర్ ప్రారంభంలో జరిగిన ఒక సంఘటన గురించి తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా టైంలో హీరోతో డేట్ చేయవద్దని చిత్రయనిట్ బాండ్ రాయించుకున్నారని తెలిపింది. బాలీవుడ్ సీనియర్ నటుడు జాకీ ష్రాఫ్ తనయుడు టైగర్ ష్రాఫ్ హీరోగా నటించిన 'మున్నా మైఖేల్' సినిమాతో బాలీవుడ్‌లో నా సినీ ప్రస్థానం మొదలైంది. ఈ సినిమాకు ఒకే చెప్పిన తర్వాత చిత్రయూనిట్ నాతో ఒక కాంట్రాక్ట్‌పై సంతకం చేయించింది. ఆ కాంట్రాక్ట్‌లో సినిమాకు సంబంధించి నేను పాటించాల్సిన నియమాలు ఉన్నాయి. అందులో'నో డేటింగ్' అనే షరతు కూడా ఉంది. దానికి అర్థం సినిమా కంప్లీట్ అయ్యేవరకు నేను హీరోతో నేను డేటింగ్ చేయకుడదని. అయితే ఇది చూడాకుండా నేను సంతకం పెట్టాను. తర్వాత ఈ విషయం తెలిసి నేను చాలా షాక్ అయ్యాను. నటీనటులు ప్రేమలో పడితే పనిపై శ్రద్ధ తగ్గుతుందని టీమ్ భావించి ఉంటుంది. అందుకే ఇలాంటి నిబంధనలు జోడించి ఉంటారని అనుకున్నానంటూ నిధి చెప్పుకోచ్చింది. సినిమాల విషయానికి వస్తే.. నిధి ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో కలిసి 'హరి హర వీరమల్లు' చిత్రంలో నటిస్తుంది. ఈ చిత్రం మే 09న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సమంతపై వేణుస్వామి వివాదాస్పద వ్యాఖ్యలు

వేణు స్వామి.. పెద్దగా పరిచయం చేయాల్సిన పనిలేని పేరు ఇది. సినిమా సెలబ్రెటీల జాతకాలు చెప్పడం, రాజకీయనాయకుల జాతకాలు చెప్పడంతో చాలా పాపులర్ అయ్యారు ఈయన. సెలబ్రెటీలు జాతకాలు చెప్పడంతో ఆయన సోషల్ మీడియాలో బాగా ట్రోల్ అయ్యాడు. ఇకపై సెలబ్రిటీల జాతకాలను చెప్పనంటూ కొన్ని నెలల క్రితం సంచలన ప్రకటన చేసిన వేణు స్వామీ.. మొన్నామధ్య నాగ చైతన్య- శోభిత ధూళిపాళ్ల వైవాహిక బంధంపై జోస్యం చెప్పారు. దీంతో అక్కినేని అభిమానులు గురూజీ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు జర్నలిస్టు సంఘాలు కూడా స్వామీజీ పై ఫైర్ అయ్యాయి. ఇప్పటికే ఎన్నో వివాదాల్లో చిక్కుకున్న వేణు స్వామి ఇప్పుడు మరోసారి వివాదాస్పద కామెంట్స్ చేశాడు. తాజాగా వేణు స్వామికి సంబంధించిన ఓ ఆడియో లీక్ అయ్యింది. ఆ వీడియోలో మరోసారి ఆయన టాలీవుడ్ సెలబ్రెటీల పై షాకింగ్ కామెంట్స్ చేశారు. విజయ్ దేవరకొండ, ప్రభాస్, సమంత గురించి మరోసారి ఆయన నోరు పారేసుకున్నాడు. సినిమా వాళ్లు ముగ్గురు త్వరలోనే చనిపోతారు. వారిలో ఓ హీరో, ఓ హీరోయిన్ కూడా ఉన్నారు అంటూ వివాస్పద కామెంట్స్ చేసింది. వాళ్లలో విజయ్ దేవరకొండ, ప్రభాస్, సమంత ఉంటారు అని చెప్పుకొచ్చాడు. శాస్త్రం ప్రకారం సమంత, విజయ్ దేవరకొండలో ఎవరో ఒకరు సూసైడ్ చేసుకోవడం ఖాయం.. ఈ విషయం బయటికి రావడానికి టైం పడుతుంది అంటూ నోటికొచ్చినట్టు వాగాడు. అలాగే ప్రభాస్ గురించి మాట్లాడుతూ.. ప్రభాస్ కు ఒళ్లంతా గాయాలే ఆ విషయం ఎవరికి చెప్పడం లేదు. అందుకే రాజా సాబ్ సినిమా రిలీజ్ ను పోస్ట్ పోన్ చేసుకుంటూ వస్తున్నారు అంటూ చెప్పుకొచ్చాడు. దాంతో ఈ వీడియో సోషల్ మీడియాతో పాటు సినీ సర్కిల్స్ లోనూ హాట్ టాపిక్ గా మారింది. దాంతో నెటిజన్స్ వేణు స్వామిపై మండిపడుతున్నారు.





# లుసిఫర్-2 మోహన్‌లాల్ రెమ్యునరేషన్ ఎంతో ఎలుసా..?

మలయాళ నటుడు, దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ఎల్2 ఎంపురాన్. బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్ సినిమాకి ఈ చిత్రం సీక్వెల్‌గా వస్తుంది. మలయాళీ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. మంజు వారియర్, టోవినో థామస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు పృథ్వీరాజ్. అయితే ఈ సినిమాకు మోహన్ లాల్ తీసుకున్న పారితోషికం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు పృథ్వీరాజ్. ఆయన మాట్లాడుతూ.. లల్లెట్టన్ (మోహన్‌లాల్) వలనే ఈ సినిమా సాధ్యమైంది. మోహన్‌లాల్ ఈ చిత్రం కోసం చాలా కష్టపడ్డాడు. ఒక దర్శకుడిగా, నేను నిర్మాతల గురించి ప్రతి క్షణం ఆలోచిస్తాను. మనం ఖర్చు చేసే ప్రతి రూపాయికి విలువ ఇవ్వాలని భావిస్తాను. 'లూసిఫర్ 2: ఎంపురాన్' కోసం మోహన్‌లాల్ ఒక్క పైసా కూడా రెమ్యూనరేషన్ తీసుకోలేదు. ఆయన పారితోషికం వదులుకోవడం వల్లే ఈ సినిమా తెరకెక్కిందని చెప్పడంలో సందేహం లేదు. ఆయన రెమ్యూనరేషన్‌ను కూడా సినిమా నిర్మాణానికి ఉపయోగించాం. స్క్రీన్‌పై చూస్తే ఆ విషయం మీకు స్పష్టంగా అర్థమవుతుంది. గేమ్ ఆఫ్ థోర్న్స్ నటుడు జెరోమ్ ఫ్లిన్‌తో పాటు చాలా మంది విదేశీ నటులు ఇందులో పాల్గొన్నారు. వారంతా సినిమాకి చాలా సహకారం అందించారంటూ పృథ్వీరాజ్ చెప్పుకోచ్చాడు.



# షారుఖ్‌ఖాన్‌తో సుకుమార్ సినిమా?

పుష్ప ది రూల్ సినిమాతో నేషన్ వైడ్ బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు సుకుమార్. అయితే ఈ ప్రాజెక్ట్ అనంతరం సుకుమార్ ఎవరితో సినిమా చేయబోతున్నాడా అని మూవీ లవర్స్ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ సినీ వర్గాల ప్రకారం సుకుమార్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్ రామ్ చరణ్‌తో '17' చేస్తాడని అంటుండగా.. మరోవైపు 'పుష్ప 3' కథ రాసే పనిలో ఉన్నడని టాక్ వినిపిస్తుంది. ఇదిలావుంటే.. ఈ రెండు కాకుండా మరో క్రేజీ పాన్ ఇండియా కాంబో తెరమీదకు వచ్చింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్ ఖాన్, దర్శకుడు సుకుమార్ కలిసి ఒక ప్రాజెక్ట్ చేయబోతున్నారని ప్రస్తుతం వార్తలు వైరల్ అవుతున్నాయి. వీరిద్దరు కలిసి ఒక పాన్ ఇండియా ప్రాజెక్ట్ కోసం చేతులు కలపబోతున్నట్లు సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే సుకుమార్ పేరు బాలీవుడ్‌లో మారుమోగడం ఖాయం. రూరల్ విలేజ్ బ్యాక్‌డ్రాప్ కథతో ఈ సినిమా రాబోతుండగా.. భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమాలో షారుఖ్ ఖాన్‌ను విలన్ పాత్రలో చూపించే ఆలోచనలో సుకుమార్ ఉన్నట్లు సమాచారం. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# మహేష్‌బాబు సినిమాలో ప్రియాంకచోప్రా క్యారెక్టర్ లీక్..?

దర్శకధీరుడు రాజమౌళి, మహేష్ బాబు కాంబోలో ప్రస్తుతం ఎస్ఎస్ఎంబీ29 అనే చిత్రం స్లో అండ్ స్టడీగా చిత్రీకరణ జరుపుకుంటుంది. ఒడిశాలో ఈ మూవీ షూటింగ్ జరుపుకుంటున్నట్టు తెలుస్తుండగా, అక్కడ షూట్ ప్రారంభించిన మొదటి రోజే ఓ వీడియో లీక్ అయింది. జక్కన్న తీసిన సీన్స్ అన్ని లీక్ కావడంతో ఆయన షూటింగ్‌లో ఇప్పుడు చాలా స్ట్రిక్ట్ యాక్షన్ అమలు చేస్తున్నట్టు తెలుస్తుంది. అయితే తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఇందులో ప్రియాంక చోప్రా ముఖ్య పాత్ర పోషిస్తుండగా, ఆమెని నెగెటివ్‌గా జక్కన్న చూపించబోతున్నట్టు సమాచారం. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనేది ఇంకా అధికారిక ప్రకటన రాని నేపథ్యంలో ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. రాజమౌళి సినిమా అంటే ట్విస్ట్‌లు మాములుగా ఉండవు. ఏది చేసిన కూడా అది సంచలనమే అవుతుంది. ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ వార్తలలో నిజమెంత ఉందనేది తెలియాల్సి ఉంది. ఇక రాజమౌళి తన సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు కేవలం నటన, టెక్నికల్ అంశాల్లోనే కాకుండా సెట్ లో క్రమశిక్షణ మరియు పర్యావరణంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారనే విషయం మనకు తెలిసిందే. ఇది మరో సారి వెల్లడైంది. మహేష్ తో షూటింగ్ చేస్తున్న ఆ లోకేషన్ లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించారు. కఠిన నిబంధనలతో షూటింగ్ ఈ మూవీ సెట్ లో రాజమౌళి అమలు చేస్తున్నట్లు తెలుస్తుంది. హీరో మహేష్ బాబుకు ఇద్దరూ ప్రియాంక చోప్రా కు ఇద్దరు అసిస్టెంట్లకు మాత్రమే లొకేషన్లో పర్మిషన్ ఇవ్వగ మిగతా ఆర్టిస్టులకు ఒక్కొక్కరికి ఒక అసిస్టెంట్ మాత్రమే అనుమతిచ్చారట జక్కన్న. నిజానికి ప్రియాంక చోప్రా కు మేకప్ మరియు వ్యక్తిగత సహాయకులగా దాదాపు 13 మంది ఉంటారు కానీ ఈ సెట్లో కేవలం ఇద్దరికీ మాత్రమే అనుమతి ఇవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ ఒడిశా లోని కోరాపూట్ జిల్లాలో జరుగుతుంది.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.